303118

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

ఆంధ్రపత్రిక

Regd. H. NO 506 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO ఎంపుటం 55, సంచిక 45

విజయవాడ, బుధవారం 15—5—1968 THE ANDHRA PATRIKA MORNING 6 పుటలు : 12 పైసలు

ప్రముఖ మాసపత్రిక
భారతి
చదవండి

అంధ్ర సచిత్ర వారపత్రిక
క్రొత్తశీర్షికలతో, వ్యంగ్యచిత్రాలతో
తాజాసమీక్షలతో వెలువడుచున్నది
ప్రతివారం తప్పక చదువుచున్నారా?

రాజీనామా ఇవ్వడానికి పంజాబ్ ముఖ్యమంత్రి గిల్ తిరస్కృతి

తనమంత్రివర్గానికి కాంగ్రెస్ పార్టీ మద్దతు ఉన్నట్లు స్పష్టీకరణ

మే 20న పంజాబ్ అసెంబ్లీ సమావేశం: గవర్నర్ ఉత్తర్వు:

బడ్జెట్ మినహా యితర అంశాలపైచర్చ: ముఖ్యమంత్రి ప్రకటన

చండీఘర్, మే 14:

శాసనసభలో తమ మెజారిటీని గురించి తమకు ఎలాంటి అనుమానం లేదనీ కాంగ్రెస్ పార్టీ మద్దతు ఉండగలదని తమకు ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ హామీ ఇచ్చారనీ పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ లక్ష్మణ్‌సింగ్ గిల్ నేడిక్కడ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ పునరుద్ఘాటించారు.

రాష్ట్ర శాసన సభను క్రమంగా సమావేశపరచాలని సుప్రీంకోర్టు చేసిన సూచనను ప్రస్తావించి, శాసనసభ యీ నెల 20 వ తేదీన మధ్యాహ్నం 2 గంటలకు సమావేశం కాగలదని శ్రీ గిల్ చెప్పారు. అయితే రెండు ఆర్థికవిధేయక చట్టాలు (బడ్జెట్) చెల్లవని హైకోర్టు యిచ్చిన తీర్పుపై రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు చేసిన అప్పీలు యింకా విచారణలో ఉన్నందున బడ్జెట్ పై శాసనసభ చర్చ జరిపే వీలుండదని శ్రీ గిల్ అన్నారు.

బడ్జెట్ మినహా ఏ ఇతర విషయాన్ని గురించి అయినా శాసనసభ పరిశీలించవచ్చునన్నారు.

శాసనసభలో బలాబలాలను తేల్చుకొనడం ఆలస్యమౌతుందా అన్న ప్రశ్నకు శ్రీ గిల్ నేరుగా సమాధానం యివ్వకుండా "అప్పుడు మీరే చూడగలరు" అన్నారు.

రాజీనామా చేయాలని శ్రీ గిల్‌కు ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు జైల్‌సింగ్ సూచించినట్లు వెలువడిన వార్తన్నుగురించి ప్రశ్నించగా రాజీనామా యివ్వడం అన్నప్రశ్నయే లేదని శ్రీ గిల్ స్పష్టం చేశారు.

మే 20 వ తేదీ మధ్యాహ్నం శాసనసభ సమావేశం కావలసినదిగా గవర్నర్ ఉత్తర్వు జారీ చేశారని శ్రీ గిల్ చెప్పారు.

రాజ్యాంగం 174 వ అధికరణ క్రింద గవర్నర్ యీ ఉత్తర్వును జారీ చేశారన్నారు. అయితే బడ్జెట్ ను శాసనసభ చర్చించే వీలు లేనందున సభ నిర్వహించవలసిన ఇతర కార్యక్రమాల జాబితాను ఒకదానిని రూపొందిస్తున్నట్లు కూడా ఆయన చెప్పారు.

సుప్రీం కోర్టు ఆదేశాన్ని అనుసరించి శాసనసభ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు శ్రీ గిల్ తెలిపారు.

గవర్నర్‌ను నేటి ఉదయం శ్రీ గిల్ కలిసికొన్న అనంతరం ముఖ్యమంత్రి పత్రికా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడారు.

శాసనసభను గవర్నర్ సమావేశపరచడం వల్ల ప్రతిపక్షాలకు తమ బలాన్ని నిరూపించుకునే అవకాశాన్ని యివ్వడం జరిగిందనీ విశ్వాస రాహిత్య తీర్మానాన్ని ఎదుర్కొనడానికి అయినా తాము సిద్ధంగానే ఉన్నామనీ శ్రీ గిల్ తెలిపారు.

తమ పార్టీ మద్దతు ఉండగలదని ప్రధాన మంత్రి కేంద్రంలోని ఇతర సీనియర్ కాంగ్రెస్ నాయకులు తనకు హామీ ఇచ్చారని శ్రీ గిల్ చెబుతూ యిలా అన్నారు: "నేను ప్రభుత్వాన్ని నడపదలిచాను. నేను అధికారంలో ఉండాలని కాంగ్రెస్ నాయకులు కోరుతున్నారు. వారు నాకిచ్చినమాటను నిలబెట్టుకుంటున్నారు".

శాసనసభ కాంగ్రెస్‌పార్టీ నాయకుడు శ్రీ గ్యాన్‌సింగ్ రారేవాలా, మరికొంతమంది పార్టీ నాయకులు ఏమి చెబుతున్నదీ, చేస్తున్నదీ గమనిస్తూవలసిన బాధ్యత కాంగ్రెస్ పార్టీదే అని శ్రీ గిల్ అన్నారు.

తనకు ప్రధానితోపాటు ఉపప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్, దేశీయాంగమంత్రి శ్రీ చవాన్ రక్షణమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్, ఆహారవ్యవసాయశాఖామంత్రి శ్రీ జగ్‌జీవన్‌రాం హామీ యిచ్చారని శ్రీ గిల్ తెలిపారు.

కాంగ్రెస్‌పార్టీ సమావేశం ఏర్పాటుకు నోటీసు

పంజాబ్‌బడ్జెట్ చెల్లదని హైకోర్టు ఇచ్చిన తీర్పువల్ల ఏర్పడిన పరిస్థితిని పరిశీలించడానికి శాసనసభ కాంగ్రెస్‌పార్టీ సర్వ సభ్యసమావేశాన్ని యీ నెల 18 న ఏర్పాటు చేయవలసినదిగా పార్టీ నాయకుడు గ్యాన్‌సింగ్ రారేవాలాకు 31 మంది కాంగ్రెస్ శాసన సభ్యులు రిక్విజిషన్ నోటీసును పంపారు.

గిల్ మంత్రివర్గానికి మద్దతును కొనసాగించే విషయాన్ని గురించి కూడా పరిశీలించాలని వారు కోరారు. అంచనాల సంఘానికి పబ్లిక్‌ఎకౌంట్స్ కమిటీకి ఎన్నికల నిర్వహణను గురించి కూడా చర్చించాలని కోరారు.

గవర్నర్‌కు సలహా

చండీఘర్, మే 14: పంజాబు శాసనసభను మే 20 వ తేదీన సమావేశపర్చవలసిందిగా ముఖ్యమంత్రి శ్రీ లక్ష్మణసింగ్‌గిల్ నేడు గవర్నర్ శ్రీ పవాటేను లాంఛనంగా కోరారు.

ఢిల్లీనుండి తిరిగి వచ్చిన వెంటనే నేటి ఉదయం ముఖ్యమంత్రి శ్రీ గిల్ గవర్నర్‌ను కలుసుకున్నారు.

పంజాబు బడ్జెటు వ్యవహారం యిప్పుడు న్యాయస్థానంలో వున్నది గాబట్టి, దానిని గురించి బహుశా శాసనసభ చర్చించటానికి వీలువుండదని ముఖ్యమంత్రి తమ అభిప్రాయంగా యు. ఎన్. ఐ. విలేకరితో చెప్పారు.

రాష్ట్రంలో యిప్పుడు రాజ్యాంగ ప్రతిష్టంభన లేదని కూడ ఆయన చెప్పారు.

రాష్ట్రపతికి గవర్నర్ నివేదిక

హైకోర్టు తీర్పు తరువాత రాష్ట్రంలోని రాజకీయ పరిస్థితిని గురించి రాష్ట్రపతికి పంజాబ్ గవర్నర్ శ్రీ డి. సి. పవాటే నేడు ఒక నివేదికను పంపినట్లు తెలుస్తోంది.

పంజాబ్‌లో కాంగ్రెస్ వాదుల దురదృష్టం

చండీఘర్, మే 14: పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ లక్ష్మణ్‌సింగ్‌గిల్, ఆయనకు మద్దతు ఇస్తున్న కాంగ్రెస్‌పార్టీ వాటుకులు ఒకరిపై గురించి మరొకరికి గల భావాలు నేడు వెల్లడి అయ్యాయి.

శ్రీ గిల్ నేడు పత్రికలవారితో మాట్లాడుతూ, "కాంగ్రెస్‌వారు నాకు మద్దతు యిచ్చేవారే కాని వారు నా యజమానులు కాదు" అన్నారు.

దీనిపై శాసనసభ కాంగ్రెస్ పార్టీ నాయకుడు శ్రీ రారేవాలా, ఉప నాయకుడు శ్రీ బ్రహ్మదేవ్ వ్యాఖ్యానిస్తూ, "మా దురదృష్టం ఏమంటే — శ్రీ గిల్ మా మద్దతు పొందుతున్నారే కాని ఆయనకు మాపై విశ్వాసం లేదు."

కచ్ అవార్డ్ ఢిల్లీ హైకోర్టుచే రిట్ త్రోసివేత

న్యూఢిల్లీ, మే 14: కచ్ ట్రిబ్యునల్ తీర్పు రాజ్యాంగ రీత్యా చెల్లదంటూ దాఖలు చేయబడిన మూడు రిట్ దరఖాస్తులను ఢిల్లీ హైకోర్టు డివిజన్ బెంచి నేడు కొట్టివేసింది.

శ్రీ రంజిత్‌సింగ్, మరో యిద్దరు దాఖలు చేసిన యీ రిట్ దరఖాస్తుపై న్యాయమూర్తి ఎస్. కె. కపూర్, న్యాయమూర్తి ఆంజ్లే విచారణ జరిపారు.

తీర్పును న్యాయమూర్తి కపూర్ చదువుతూ కచ్ ట్రిబ్యునల్ తీర్పును అమలు చేయటంవలన భారత భూభాగం ఏదీ బదలాయించినట్లు కాదనీ యీ కారణంగా రాజ్యాంగాన్ని సవరించవలసిన అగత్యం లేదనీ తాము భావిస్తున్నట్లు పేర్కొన్నారు.

భారత్ పాకిస్తాన్ దేశాల మధ్య వివాదం సరిహద్దులకు సంబంధించినదిః అంతర్జాతీయ ట్రిబ్యునల్‌కు రెండు దేశాలు సమర్పించిన విస్తృత సాక్ష్యాధారాల ప్రాతిపదికగా తీర్పు యిచ్చారు. అందువలన యిది భూభాగం బదలాయింపునకు చెందదు. భూభాగాన్ని బదలాయిస్తే రాజ్యాంగాన్ని సవరించవలసిన అవసరత వున్నమాట నిజమే. అయితే కచ్‌బాడవాలో సరిహద్దు 1947 ఆగస్టు 14 నుండి వివాదాస్పదమైనదే కాబట్టి అసలు సరిహద్దు గుర్తింపు జరుగలేదనటం సరియైనదేనని న్యాయమూర్తులు పేర్కొన్నారు.

రాజ్యాంగాన్ని సవరించ వలసిన అవసరం లేక పోయినప్పటికీ అంతర్జాతీయ ఒప్పందాన్ని అమలు జరుపటానికి ముందు కనీసం ఒక చట్టమైనను చేయాలంటూ వాదితరఫున చేయబడిన వాదనను కూడా కోర్టుపరు త్రోసిపుచ్చారు. కుదుర్చుకొనబడిన ప్రతి ఒప్పందానికి ఒక చట్టం చేయవలసిన అవసరం లేదని కూడ తమ తీర్పులో ఢిల్లీహైకోర్టు పేర్కొన్నది.

దేశ సరిహద్దులను సేంక్షించటూ ప్రభుత్వం ఒక మటాన్ని ప్రచురించాలని చేయబడిన వాదనను కూడా కోర్టువారు తిరస్కరించారు.

దేశసరిహద్దు అంటే ఏమిటో రాజ్యాంగంలో నిర్వహించని మాట యదార్థమే; అంతమాత్రం చేత సరిహద్దు రాష్ట్రాలు కొంత భాగాన్ని పొరుగు దేశానికి అప్పగించగలవని దరఖాస్తుదారు భయపడటం తగదు. ఏ ప్రభుత్వమూ పై విధంగా బాధ్యతా రహితంగా ప్రవర్తించదు అని న్యాయమూర్తులు తమ తీర్పులో పేర్కొన్నారు.

శాసన సభలకు పరిపాలన యంత్రాంగం సమాధానం చెప్పవలసిన పుస్తు మనదేశంలో భూభాగాన్ని రాష్ట్రాలు బదలాయించగల వనుకొనటం అర్థరహితం అని న్యాయమూర్తులు పేర్కొన్నారు.

వియత్నాంలో శాంతికృషికై బాంబింగ్ విరమణ ముఖ్యం

ఉథాంట్ పునరుద్ఘాటన: పారిస్ చర్చలు ఫలప్రదం కాగలవని ఆశాభావం

న్యూయార్క్, మే 14:

వియత్నాం శాంతి సంప్రతింపులకు తగిన వాతావరణాన్ని సృష్టించడానికి ఉత్తర వియత్నాంపై అమెరికా బాంబింగు విరమించడమే ముఖ్యమైన ప్రథమచర్య కాగలదని తాను భావిస్తున్నానని సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ నిన్న పునరుద్ఘాటించారు.

అమెరికా ఈ చర్య తీసుకుంటే పారిస్ సంభాషణలలో ఉభయ పక్షాలవారు యుద్ధానికి సంబంధించిన ఇతర సమస్యలను ప్రస్తావించవచ్చునని ఆయన అన్నారు.

కెనడాలోని ఎడ్మాంటన్‌లో అల్‌బెర్టా యూనివర్సిటీ స్వర్ణోత్సవం సందర్భంగా ఏర్పాటు చేయబడిన సభకు ఏర్పరచేసిన తన ప్రసంగంలో ఉథాంట్ పై విధంగా పేర్కొన్నారు.

ఈ ప్రసంగం భాగాలను సమితి ప్రధాన కార్యాలయం వారు పత్రికలకు విడుదల చేశారు:

ఉథాంట్ తన ప్రసంగంలో ఇంకా యిలా వివరించారు.

"వియత్నామ్ యుద్ధం వల్ల అంతర్జాతీయ పరిస్థితి విషమించింది. ఐక్యరాజ్య సమితిలోని శాంతియుత వాతావరణం కూడా కలుషితం చేయబడింది.

వియత్నామ్‌లో శాంతి పునరుద్ధరణకు అమెరికా బాంబింగు విరమణ ముఖ్యమైన చర్య కాగలదని నేను అనేకసార్లు చెప్పివున్నాను. ఆ విషయాన్నే ఇప్పుడు కూడా పునరుద్ఘటిస్తున్నాను.

ఉత్తరవియత్నామ్‌పై బాంబింగు జరుపడంవల్ల దక్షిణ వియత్నామ్‌కు ఉత్తరభాగం నుంచి సేనలు ప్రవేశించడం ఆగదు. పైగా యుద్ధాన్ని కొనసాగించాలన్న కృతనిశ్చయం ఉత్తరవియత్నామ్‌కు బలపడుతుంది. అసలు అమెరికా బాంబింగు జరిపే చర్య నైతికంగాను, న్యాయశాస్త్రరీత్యాను ఎంత వరకు సముచితమన్న విషయం సందేహాస్పదమే.

"రాజకీయంగా ఏ పక్షానిది ఒప్పు లేదా తప్పు అన్న సమస్యకు మించిన రీతిలో అంతర్జాతీయ స్థాయిలో యుద్ధం జరుగుతోంది. ఈ యుద్ధం ఫలితాలు అంతర్జాతీయంగా విపత్కర పరిణామాలకు దారితీయగలవని ఆందోళన చెందుతున్నాను. వియత్నామ్ యుద్ధం సృష్టించిన మానసిక వాతావరణం ఫలితంగా అమెరికాలోను, ఇతర చోట్ల దుర్దర్శ్యకాండ జరగడానికి కారణమని భావిస్తున్నాను. ఈ దుర్దర్శ్య దోరణిని అరికట్టకపోతే, మానవ ప్రాణం పవిత్రమైనదన్న దానిని పునరుద్ధరించకపోతే అంతర్జాతీయ శాంతి, భద్రతలు పీకటి కోణంలో పడిపోయే ప్రమాదం వున్నది.

"వియత్నామ్ ప్రజలకు వోటింగుహక్కు ఇచ్చినట్లయితే ఎన్ని సమస్యలు పరిష్కారం కాగలవని సర్వులూ భావిస్తున్నారు. కాని యుద్ధం కొనసాగుతుండగాను తుపాకుల్ తయారుగా చుట్టిముట్టి వున్న పరిస్థితిలోను ఎన్నికలు స్వేచ్ఛగా ఎలా జరుగుతాయి.

"వియత్నామ్‌లో ప్రస్తుత పోరాటానికి ప్రజల జాతీయవాదమే బలమైన కారణం. 17వ అక్షాంశరేఖ అనేది చేవలం సైనికంగా నిర్ణయించిన రేఖ అని 1954 జెనీవా ఒప్పందంలో స్పష్టం చేయబడింది. అంతేకాని అది ఉత్తర దక్షిణ వియత్నామ్‌లను వేరు చేసేసరిహద్దు రేఖ కాదు. వియత్నామ్ యావత్తు ఒకటేనం. ప్రస్తుత ఉత్తరవియత్నామ్‌లోని నాయకులలో చాలమంది ప్రస్తుత దక్షిణ వియత్నాంలో జన్మించినవారే. దక్షిణ వియత్నామ్ ఉపాధ్యక్షుడు గుయెన్‌కావోకి ఉత్తర వియత్నామ్‌లో జన్మించారు.

"1956 లో జరిగిన ఎన్నికలు హామీలో కూడినవని వియత్నామ్ ప్రజలు భావిస్తున్నారు.

"రెండు వియత్నామ్‌లను విలీనం చేయడమనేది తక్షణ సమస్య కాదని ఈ విషయాన్ని కాలక్రమంలో నిర్ణయించుకోవచ్చునని జాతీయ విముక్తి సంఘటనలో నలో నిర్వహించిన సమస్యలను, ఆకట్టుగల అన్ని పక్షాల వారు ప్రకటించిన కార్యక్రమాలను ఆధారం చేసుకుని నేను పై విషయాలు చెబుతున్నాను

"పారిస్ సంభాషణలు వియత్నామ్‌లో మామూలు పరిస్థితి ఏర్పడేందుకు వీలుగా నిరంతరాయంగా కొనసాగాలని ఆశిస్తున్నాను.

పైనికంగా బలమైన స్థానం సంపాదించి ఆ ప్రాతిపదికతో సంప్రతింపులు సాగించాలని ఉభయ పక్షాలు ఈ సమస్యల రాలన్ని పరిష్కరించ ప్రయత్నించడం సమంజసం. అది సాధ్యం కూడా. అలాగైనట్లయితే పారిస్‌లో సంప్రతింపులు జరుపుతూనే మరో వైపున సమస్యలు పరిష్కరించడానికి అవసరమైన శాంతి వాతావరణం ఏర్పడుతుంది. దాని వీలు ఎంతగా చేయగలిగితే అంతగా నిలవమని నేను ఆశిస్తున్నాను."

భార్యా బిడ్డలను చంపిన కిరాతకి శిరోమణి

కాన్పూరు, మే 13: కాన్పూరులోని గోవిందనగర్‌లో ఒక వ్యక్తి తన భార్యను, నలుగురు పిల్లలను గత శనివారంరాత్రి చిత్రహింస చేసి ఉసురు తీసి వేసినట్లు తెలియవచ్చింది.

తన భార్యను, 8 సంవత్సరాల లోపున గల నలుగురు పిల్లలను ఒక పదునైన కత్తితో ముక్కలుగా కోసి గదిలో పెట్టి ఆ వ్యక్తి పారి పోయాడట. ఈ సంఘటనకు కుటుంబ కలహమే కారణమని తెలుస్తున్నది.

హంతకుడి జాడ యింకా తెలియలేదు.

టెలిగ్రామ్‌ల కొత్తఛార్జీలు

నేటి నుంచి అమలు

న్యూఢిల్లీ, మే 14: సవరించబడిన టెలిగ్రాఫ్‌రేట్లు నేటి అర్ధరాత్రినుంచి అమలులోకి రాగలవని అధికార పూర్వకంగా ప్రకటించబడింది.

సవరించిన రేట్ల ప్రకారం మామూలు (పత్రికలకు సంబంధించని) టెలిగ్రామ్‌లకు మొదటి ఎనిమిది మాటలకు 120 పైసలు ఛార్జీ నిర్ణయించారు. పాత రేటు రూపాయి. ఎక్స్‌ప్రెస్ టెలిగ్రామ్‌కు 240 పైసలు. అదనపు మాటలకు ఛార్జీలో మార్పు లేదు. అయితే టెలిగ్రామ్‌లు పంపేవారి చిరునామాలలోని పదాల సంఖ్య విషయంలో ఛార్జీలో కొంత తగ్గింపు వుంటుంది. చిరునామాలయిదు పదాలకు మించివుంటే అదనంగా అయిదు పదాలవరకు ఛార్జీవుండదు. కాని ఈ రాయితీ శ్రీ లంక, పాకిస్తాన్, నేపాల్‌లకు పంపే టెలిగ్రామ్‌లకు వుండదు.

శుభాకాంక్షలు తెలిపే మామూలు టెలిగ్రామ్‌లో ఎనిమిది పదాలవరకు కనీస ఛార్జీ 80 పైసలనుంచి రూపాయికి పెంచబడింది. ఇవి ఎక్స్‌ప్రెస్ టెలిగ్రామ్‌లైతే ఛార్జీ 160 నుంచి 200 పైసలకు పెంచబడింది. ఎనిమిది పదాలకు ఛార్జీ మారలేదు. పంపేవారి చిరునామాలో అదనంగా అయిదు పదాలవరకు ఛార్జీలో రాయితీ శుభాకాంక్షల టెలిగ్రామ్‌లకు కూడా వర్తిస్తుంది.

పత్రికలకు సంబంధించి మామూలు టెలిగ్రామ్‌లో మొదటి 50 పదాలకు 75 పైసల నుంచి రూపాయికిఛార్జీ పెంచబడింది. ఇవే ఎక్స్‌ప్రెస్ టెలిగ్రామ్‌లైతే ఛార్జీ 150 నుంచి 200 పైసలకు పెరిగింది. అదనంగా ప్రతి అయిదు పదాలకు (మామూలు): 13 పైసలు (ఎక్స్‌ప్రెస్): 20 పైసలకు ఛార్జీ పెంచబడింది.

కాశ్మీర్ సమస్యపై పాక్ వైఖరి

రావల్పిండి, మే 14: కాశ్మీర్ వివాదంపై భారత్‌తో మంత్రివర్గ స్థాయిలో సంప్రతింపులు ప్రస్తుతం జరిగే పరిస్థితులు లేవని పాక్ విదేశాంగమంత్రి శ్రీ అర్షద్ హుస్సేన్ నేడు పేర్కొన్నారు.

వివాదాన్ని ముఖాముఖి సంప్రతింపుల ద్వారాను, తదితర మార్గాలద్వారాను పరిష్కరించాలని పాకిస్తాన్ యత్నిస్తున్నదని పార్లమెంటులో ఆయన పేర్కొన్నారు.

ప్రస్తుతం మంత్రివర్గస్థాయిలో ముఖాముఖి చర్చలు జరిగే అవకాశాలు లేవన్నారు.

హర్యానా ఎన్నికల్లో పోలింగ్ పూర్తి

బుధవారం నుంచి వోట్ల లెక్కింపు

చండీఘర్, మే 14

హర్యానా శాసన సభకు జరుగుతున్న మధ్యంతర ఎన్నికల చివరి ఘట్టంలో, మిగిలిన 40 నియోజక వర్గాలకు నేడు పోలింగ్ జరిగింది.

గత ఆదివారంనాడు 41 నియోజక వర్గాలలో పోలింగ్ జరిగిన పద్ధతిలోనే నేడుకూడా పోలింగ్‌సాగినట్లు అక్కడకు అందిన తొలి వార్తలవల్ల తెలుస్తున్నది.

పట్టణ నియోజక వర్గాలలో ఉదయం ఏడు గంటలనుంచే పోలింగ్ చురుకుగా ప్రారంభమయింది. పెక్కుపోలింగ్ కేంద్రాలలో మొదటి రెండున్నరగంటలకాలంలో దామాషాను ప్రతి మూడు నిముషాలకు ఇద్దరు వోటర్లు వోటు వేసినట్లు తెలియ వచ్చింది.

అయితే మధ్యాహ్నానికి ఎండనేడేసి పట్టుపట్టు పోలింగ్ మందకొడిగా సాగింది. మధ్యాహ్నం వరకు వోటర్లలో 25 నుంచి 30 శాతం వరకు వోటువేసినట్లు అంచనా వేయడం జరిగింది.

గ్రామీణ నియోజక వర్గాలలో ఉదయం పోలింగ్ మందకొడిగా ప్రారంభమయింది. కాని, ఎనిమిది గంటల తరువాత చురుకుగా సాగింది. ఇసుక ప్రాంతమైన మొహిందర్‌ఘర్ జిల్లా గ్రామీణ నియోజక వర్గాలలో అధికభాగం స్త్రీలు, పురుషులు ఒంటెలపై ప్రయాణంచేసి పోలింగ్ కేంద్రాలకు వచ్చి వోటుచేశారు. కల్కా నియోజక వర్గంలోని పర్వత ప్రాంతాలలో వోటర్లు కంచరగాడిదల పైన వచ్చారు.

నేడు పోలింగ్ జరుగుతున్న 40 నియోజక నియోజక వర్గాలలో వోటర్ల సంఖ్య ఇరవై రెండున్నర లక్షలకుపైగా వున్నది. 190 మంది అభ్యర్థులు పోటీలో వున్నారు.

మాజీముఖ్యమంత్రి రావుబీరేంద్రసింగ్, ఇద్దరు మాజీ ఉపమంత్రులు చాంద్‌రామ్, హర్దాన్‌సింగ్, మాజీ మంత్రులు శ్రీమతి జూడిత్‌ప్రకాశ్‌జైన్, శ్రీ మోతీచంద్‌జైన్, సుహాంత్‌శ్రీమోహన్, శ్రీ రణ్‌జీత్‌సింగ్, శ్రీ అజ్మీర్‌సింగ్, గులాబ్‌సింగ్‌జైన్ నేడు పోలింగ్ జరిగిన నియోజక వర్గాలలో పోటీ చేసిన అభ్యర్థులలో కొందరు.

పోలింగ్ ప్రశాంతంగా, సాఫీగా సాగడానికి రాష్ట్రప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది. 81 నియోజక వర్గాలలోను 66 నియోజక వర్గాలలో వోట్లలెక్కింపు రేపు ప్రారంభమవుతుంది. చాలా నియోజక వర్గాలలో ఫలితాలు రేపు పొద్దుగూకేలోపే తెలుస్తాయి. మిగిలిన 15 నియోజక వర్గాలలో వోట్ల లెక్కింపు మే 16న జరుగుతుంది. ఆ రోజు సాయంత్రానికల్లా అన్ని ఫలితాలు వెలువడుతాయి.

నదీజలాలసమస్యపై భారత్-పాక్ చర్చలు

గంగాజలాల తరలింపుపై పాక్ ఆందోళన

న్యూఢిల్లీ, మే 14— [illegible] ప్రాంతంలోని [illegible] జలాల సమస్యల పరిష్కారం విషయమై భారత్ పాకిస్తాన్ నిపుణులు నేటి ఉదయం చర్చలు తిరిగి ప్రారంభించారు.

సమస్యల పరిష్కారానికి అధికారం ఏర్పాటుపరు నిరాకరించారు. నేటి చర్చలలో ఫిరత్యా ప్రాముఖ్యత ఏర్పాటయింది. గంగా జలాలను భారతభూమికి అందించడం పట్ల పాక్ ప్రతినిధివర్గం తిరిగి తమ ఆందోళన వ్యక్తపరచినట్లు తెలుస్తున్నది.

కలకత్తా నగరంలో త్రివేణిగుండం వద్ద నిర్మించబడిన లక్ష్యాలు ఈ జలాలమళ్ళింపు అని పరిచయి బారత ప్రతినిధివర్గం పేర్కొన్నారు. [illegible] పాకిస్తాన్ ప్రతినిధులు [illegible] ఉత్తర్వు [illegible] ఉంటుంది.

సమస్యం మారింది. తీస్తా, గంగాజలాలకే వంటి ప్రశ్నలు కూడా నేటి చర్చలలో ప్రస్తావనకు వచ్చినాయి.

చర్చలు రేపు కూడా కొనసాగుతాయి. వెల్లడి [illegible]

పాలతో తయారయ్యే తినుబండారాలపై నిషేధం

న్యూఢిల్లీ, మే 14— [illegible]

షెడ్యూల్ తెగలకు మరిన్ని సౌకర్యాలు

కేంద్ర మంత్రివర్గం నిర్ణయం

న్యూఢిల్లీ, మే 14:

ప్రమోషనుద్వారా భర్తీ చేసే పదవులకు షెడ్యూల్డ్‌కులాల, షెడ్యూల్డ్ తెగల ఉద్యోగులకు మరికొన్ని రాయితీలను మంజూరు చేయడానికి కేంద్ర మంత్రివర్గం నేడు నిశ్చయించింది.

ఉన్నత సర్వీసులలో వారి ప్రాతినిధ్యాన్ని మెరుగుపరచడానికి ఈ రాయితీలు ఉద్దేశించారు.

శ్రీ ఎం. ఆర్. యార్డి అధ్యక్షతన ఏర్పాటయిన పరిశీలక సంఘం వారు చేసిన సూచనలని.

ప్రభుత్వ రంగంలోగల సంస్థలలో పనిచేసే ఈ విభాగాలకు చెందిన ఉద్యోగులకు కూడా ఈ సౌకర్యాలు పొందడానికి అర్హత ఉంటుంది.

రెండవ శ్రేణి ఉద్యోగం రిజర్వేషనులకు సంబంధించి 1963 నవంబర్ 8 వ తేదీకి ముందు ఈ వర్గాలవారు అనుభవించిన రాయితీలు తిరిగి కలిపిస్తున్నారు. మూడవశ్రేణి నాలుగవశ్రేణి ఉద్యోగులకు కూడా పై పద్ధతి వర్తింపచేస్తారు. అయితే సరాసరి రిక్రూట్‌మెంటు 50 శాతం కోటాలోనివారికి ఇది వర్తిస్తుంది.

ప్రమోషన్లు విషయంలో వారికి ఒక శ్రేణి నిమ్నవ సౌకర్యం ఇస్తారు. సంవత్సరానికి 12½ శాతం ఖాళీల విషయంలోనే ఈ రాయితీలు వర్తిస్తాయి.

విజయవాడలో ఉష్ణోగ్రత

విజయవాడ, మే 14:

నేటి అత్యధిక ఉష్ణోగ్రత 106 డిగ్రీలు (ఫారన్‌హీట్) ఉన్నది.

అన్ని వర్గాల ప్రేక్షకులచే అపూర్వ ప్రశంసలందుకొంటున్న
అనుపమాన చిత్రం.



హోమియోపతి

ఇంగ్లీషు, తెలుగులోనూ హోమియోపతి వైద్యంపై సింపుల్ ట్యూషన్ ఇవ్వగలము. వైద్యంచేయు టకు, ప్రథమ్యమువారి 'B' రిజిస్ట్రేషను సంపాదించు సందేహ నివృత్తి కును ఇది మిక్కిలి ఉపయోగపడు నది. వివరములుగల తెలుగు ప్రాస్పెక్టస్ కొరకు ఈ దిగువ యడ్రస్సుకు వ్రాయండి.

ది ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోమియోపతీ

6, స్ట్రాంగర్సు వీధి, మద్రాసు—1.

EDUCATIONAL

బాలికలు (4—18) బాలురు (4—10) లకు హాస్టల్ — ఇంగ్లీషు, తెలుగు మీడియం. స్వంత మూడు అంతస్తుల విస్తీర్ణమైన నివాసము, పెద్ద లేటస్థలములు, ప్రజ్ఞావంతులైన సిబ్బంది. శిక్షణ పొందిన నర్సులు, చలవరక్షమైన ఆహారము, పూర్తి పౌకర్యములు. ప్రత్యేకశ్రద్ధ సీనియర్ సూపరీయర్, ఫతిమా ఎం. సి. హైస్కూల్, కాజీపేట, వరంగల్—4 (ఆం.ప్ర)కు వ్రాయవలెను.

కావలెను

శిక్షణ పొందిన ముగ్గురు గ్రాడ్యుయేట్లు, శిక్షణ పొందిన ఫిజికల్ ట్రైనింగ్ టీచర్లు, హిందీ పండిట్లు (గ్రేడు—II, తెలుగుపండిట్లు (గ్రేడు—II—స్త్రీలు—నల్గొండ జిల్లాలోని గ్రామములలో ప్రభుత్వ స్కూలుపై పని చేయుగలిగిన వారు కావలెను. హాస్టలు వసతి లభించును. ప్రిన్సిపాల్, ఫతిమా గర్ల్స్ మల్టీపర్పస్ హయ్యర్ సెకండరీ స్కూల్, కాజీపేట, వరంగల్—4 (ఆం. ప్ర) వారికి దరఖాస్తు చేయవలెను.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

స్టేట్ బోర్డు ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ & ట్రెయినింగ్

నోటిఫికేషన్

మెకానికల్ ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్, సివిల్ ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, రేడియో ఇంజనీరింగ్, టెక్స్‌టైల్ టెక్నాలజీ సిరమిక్స్, మెటలర్జీ మరియు డిప్లొమా ఇన్ ఫార్మసీ, లైఫ్ సైన్సెస్ ఇన్ ఆర్కిటెక్చరల్ (డ్రాఫ్ట్స్‌మన్‌షిప్, అండ్ అసిస్టెంట్‌షిప్, జూనియర్ టెక్నికల్ స్కూలు సర్టిఫికేటు, 3 ఏండ్ల డిప్లొమా కోర్సుల అనగు సంవత్సరం పరీక్ష. స్టేట్ బోర్డు ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రెయినింగ్ వారిచే 1968 మే నెల 20 వ తేదీనుండి జరుపబడును. మెకానికల్ యింజనీరింగ్, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్, సివిల్ ఇంజనీరింగ్ మరియు ఆటోమొబైల్ ఇంజనీరింగు, 2 ఏండ్ల డిప్లొమా కోర్సులకు సంవత్సరం పరీక్షలు 1968 మే నెల 15 వ తేదీ నుండి ప్రారంభ మవుతుంది. కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ 3 ఏండ్ల డిప్లొమా కోర్సు పరీక్షలు 1968 మే నెల 17 వ తేదీ నుండి ప్రారంభమగును.

ఈ పరీక్షలకు ప్రవేశము కొరకై దరఖాస్తు చేసియున్న అభ్యర్థులు, తమ హాల్ టికెట్లను, ఆ యా సంస్థల ప్రిన్సిపాల్స్ నుండి పరీక్ష తేదీలకు ముందుగా డౌన్‌లోడ్ చేసుకొనవలెను.

టి. ఆర్ దాస్,
కార్యదర్శి.

స్టేట్ బోర్డు ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ & ట్రెయినింగ్, హైదరాబాద్.

విజయవాడ మునిసిపాలిటీ

టెండరు నోటీసు

1968—69 సంవత్సరములకు పబ్లిక్ హెల్త్ సెక్షనుకు కావలసిన సామగ్రిని కేంద్ర తెలిపిన విధముగా సరఫరాచేయు నిమిత్తము నిర్ణీత ఫారములలో సీలుచేసిన టెండర్లు సెక్రటరీ & స్పెషల్ ఆఫీసరు వారికి 31—5—68 తేదీ సా: 3 గంటలలోగా చేరునట్లు కోరబడుచున్నవి. టెండర్లు స్పెషల్ ఆఫీసరు వారిచే అదే రోజు సా: 3—30 గంటలకు తెరవబడును. టెండరు ఫారముల ఖరీదు ఆయా అయిటముల కెదురుగా తెలుపబడినది. సదరు రుసుమును మునిసిపల్ ఖజానాలో 30—5—68 తేదీ సా: 3—00 గంటలలోగా చెల్లించి టెండరు ఫారములు పొందవలెను. ఇతర వివరములు మున్సిపల్ ఆరోగ్య శాఖాధికారి కార్యాలయములో అన్ని పని రోజులలోను ఆఫీసు వేళలలో తెలుసుకొనవచ్చును.

వ. నెం.	సరఫరా చేయవలసినది	టెండరు డిపాజిటు రూ.	టెండరు ఫారంఖరీదు రూ.	అంచనా మొత్తము రూ.
1.	కన్సర్వెన్సీపనికి ఇనుప పరికరములు, సామగ్రి సరఫరా	1250/—	5/—	25000/—
2.	శానిటరీ వర్కర్లకు సబ్బులు, టవల్సు కొబ్బరిమానె సరఫరా	2500/—	5/—	50000/—

సెక్రటరీ అండ్ స్పెషల్ ఆఫీసర్ ఇన్‌ఛార్జి,
మున్సిపల్ ఆఫీసు, విజయవాడ. 13—5—68.

ఆంధ్రప్రదేశ్ ఫారెస్టు డిపార్టుమెంటు

అడవి ఫలసాయముల వేలం

శ్రీకాకుళం ఫారెస్టు డివిజనులో టెండరు పాటకొండ, కురుపాం రేంజిలో ప్రకటించిన గుగ్గిలం, ఇతర జాలి టెండరు, మరియు వంటచెరకు యీ దిగువ సూచించిన తేదీలలో మరియు టెండర్లలో శ్రీకాకుళం డివిజన్ ఫారెస్టు ఆఫీసరు లేక వారిచే నియమించబడిన వారిచే బహిరంగముగా వేలం చేయబడును.

వేలం సత్వర పూర్తి వివరములు, వేలం షరతులు శ్రీకాకుళం డివిజన్ ఫారెస్టు ఆఫీసరు వారినుండి తెలిసికొనవచ్చును.

వరుస నెంబరు	రేంజి పేరు	టెండరు (గుగ్గిలం, ఇతర జాలి)	ఎంత వెరకు	వేలం తేది/సంవత్సరం	వేలం చేయు స్థలము
1.	పాటకొండ	602 కర్రలు (5416—00 క్యూబిక్ మీటర్లు)	550 టన్నులు	17—5—68 1 గంటకు	పాటకొండ తాలూకా కార్యాలయము, శ్రీకాకుళం జిల్లా
2.	కురుపాం	153 కర్రలు (981—40 ఘ. అ.)	41 టన్నులు	18—5—68 1 గంటకు	ఆఫీసు, కురుపాం సమీపాన

(సం). పి సుందరేశన్,
డిస్ట్రిక్టు ఫారెస్టు ఆఫీసరు, శ్రీకాకుళం

Tenby Pilot

పెన్ బి పైలెట్
సీలింగ్ రోసెన్
Ref. No. C. R. 7

వ్యాపారము

ఫిజి ఇపాన్ మాడల్ ఆల్ వరల్డ్ ట్రాన్సిస్టర్‌ను మా నివాస కాలంలో విరివిగా విక్రయించి సెలకు రు. 750/ మరియు బహుమతులు సంపాదించండి. ఉచిత షరతులకు శాంపిల్ ట్రాన్‌సిస్టర్‌కు వ్రాయండి:
Gemini Traders APM 11)
Post Box 1607, Delhi—6.

కావలెను

'జాపెక్స్‌ఇంటర్ వరల్డ్ పార్సిల్ ట్రాన్సిస్టర్‌ను 35% కమిషన్ & టి.పి. పద్ధతిపై అమ్ముటకు ఇండియా అంతటా సాక్షాత్కారం పూర్తి పైలట్ ఏజెంట్లు కావలెను. శాంపిల్ (ట్రాన్సిస్టర్‌కు వ్రాయండి. JAPEX (INDIA) (APM—58), P. B. 1405, Delhi—6.

వ్యాపారము

మా ప్రపంచ ప్రఖ్యాత రోమర్ గడియారము లకు మా నివాస సమయంలో ఆర్డరు సేకరించి నెలకు రు. 600 సంపాదించండి. మా ఉచిత షరతులకు - శాంపిల్ గడియారమునకు వ్రాయండి. Taj Co (APM—88) P. Box 1383, Delhi—6.

వాయిదాలచెల్లింపు పైట్రాన్సిస్టర్లు

"టెరి—నేషనల్" 3 బ్యాండ్ ఆల్ వరల్డ్ పార్సిల్ ట్రాన్సిస్టర్ రు. 20 వంతున నెలసరి వాయిదాపై చెల్లించిపొందండి. లైసెన్సు ఉచితం. మీ ఆర్డరు వేడే వ్రాయండి.
International Traders (APM)
Post Box 1335, Delhi—6.

ట్రాన్‌సిస్టర్లు

తేలికగా నెలసరి వాయిదాల చెల్లింపు పద్ధతిపై మా ప్రఖ్యాత మిని "68" పార్సిల్, 3 బ్యాండ్ ట్రాన్సిస్టర్‌నకు ఆర్డర్లుపొంది, బాగా డబ్బు గడించండి. మా ఉచిత షరతులకు, ఇన్‌స్టాల్‌మెంట్ల మీద పొందగల శాంపిల్ ట్రాన్సిస్టర్‌కు వ్రాయండి. J. L. SANSON & Co., (APM), P. B. 1288, Delhi—6.

ట్రాన్‌సిస్టర్లు

రు. 20—లకే ట్రాన్సిస్టర్ కోలవరేటివ్‌పద్ధతిపై రు. 20—లకే, ఆల్ వరల్డ్ 3 బ్యాండ్, ట్రాన్సిస్టర్ సరసమైన రేటుకు సంపబడును. మీ ఆర్డరు ఇంగ్లీషులో నేడే వ్రాయండి. Ceylon Traders, (AP-22) Post Box 1257, Delhi—6.

సూపరు సుయోగపతి

తపాలాపొటములు, ప్రత్యక్ష పాటములు మున్నూ 29 సంవత్సరముల అనుభవంగల తిరువారూర్ ఇన్‌స్టిట్యూట్ ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన డా. శ్రీనివాస్ DHS DEH పారిస్ డిప్లొమా జర్మనీ, స్విట్జర్లాండ్ DDR గారిచే యీరు చేయబడిన పాటములు. చాలా తక్కువ వేతనాలు. వివరాలకు : హోనిమాన్ హోమియో ఇన్‌స్టిట్యూట్, 334, తంబుచెట్టివీధి, మదరాస -1

కావలెను

ప్రభుత్వ స్కీములపై ఒక డొమెస్టిక్ సైన్సు ట్రైన్డ్ అసిస్టెంటు, ఒక హయ్యర్ గ్రేడు డ్రాయింగు టీచరు (స్త్రీలు మాత్రమే) కావలెను. హాస్టలు వసతి లభించును. దరఖాస్తులు ప్రిన్సిపాల్, ఫతిమా గర్ల్స్ మల్టీపర్పస్ హయ్యర్ సెకండరీ స్కూల్, కాజీపేట, వరంగల్—4 (ఆం. ప్ర) వారికి పంపవలెను.

ఋణములు పొందండి

రు. 500నుండి రు. 12000 వరకు స్వంత భూమిమీద, వివాహము, వ్యాపారము, గృహము, కారు,స్కూటర్, వగైరాలకు 60 వాయిదాలలో తేలికగా చెల్లించ వచ్చును. నేడే ఇంగ్లీషు లేక హిందీలో ఉచిత ప్రాస్పెక్టస్‌కు వ్రాయండి.
Kuber Finance (P) Ltd, (APM)
Seetle, Amritsar.

EDUCATIONAL

ఎస్. ఎస్. ఎల్. సి. లేక హైస్కూల్ ఫైనల్ లేక ఇతర సమాన అర్హతలుగల బాలికలకు మాత్రము ఇంటెగ్రేటెడ్ సెకండరీ (గ్రేడు టీచర్స్ ట్రైనింగ్ కోర్సు (రెండు సంవత్సరములు)లో సీట్లు లభించును. హాస్టల్ నివాసము నిర్బంధము. దరఖాస్తులు సర్టిఫికేట్ కాపీలతోపాటు ప్రిన్సిపాల్, ఫతిమా గర్ల్స్ బేసిక్ ట్రైనింగ్‌స్కూల్, కాజీపేట, వరంగల్—4 (ఆం. ప్ర) వారికి పంపవలెను.

శ్రీకాకుళం జిల్లా కోఆపరేటివు మార్కెటింగు సొసైటీ లిమిటెడ్

రవాణా టెండరు నోటీసు

శ్రీకాకుళంజిల్లా కోఆపరేటివ్ మార్కెటింగు సొసైటీ లిమిటెడ్, శ్రీకాకుళం వారి రసాయనపు ఎరువులను శ్రీకాకుళంజిల్లాలోని అమదాలవలస, సెర్కాలి, బొబ్బిలి రేవులునుండి పరిశీలించి పద్దు నున్న సొసైటి గోదాములకు మద్రాసు, మచిలీపట్నం, రాజోలు మరియు విశాఖపట్నం రేవులనుండి లారీల మీదగాని, బండ్లమీదగాని, పడవలమీదగాని రవాణా చేయుటకు తే 1—7—68 వి లగాయతు తే 30—6—69 వి వరకు లారీలు మూడుగా రిజిస్టర్డు ఫర్ములనుండి సీల్డు టెండర్లు పిలవబడినది.

ఒక్కొక్క రిజిస్టర్డు ఫర్మ ఒక్క టెండరు మాత్రమే వేయవచ్చును. అట్లుగాక ఒక రిజిస్టర్డు ఫర్మలోపున్న భాగస్తులు లేక డైరెక్టర్లు వేర్వేరు టెండరు వేస్తేగనక టెండరులను తిరస్కరించబడ్డటమేగాక అట్టి టెండర్లు అంగీకరింపబడవు.

టెండర్లు నిబంధనలు మరియు టెండరు దరఖాస్తులు కావలసినవారు రూ. 10—00లు సొసైటీ చెల్లించిన మీదట ఆఫీసు పనిచేయు రోజులలో ఉదయం గం. 11—00లయిందే సాయంత్రం 6 గంటలవరకు పొందవచ్చును. టెండరు దరఖాస్తులు తే 31—5—68 వి సాయంత్రము 3 గంటలవరకు మాత్రమే తీసికొనబడును. తరువాత వచ్చిన దరఖాస్తులు అంగీకరింపబడవు.

ఇతర వివరములు ఆఫీసరు ఇన్‌ఛార్జి వారిని తెలిసికొనవచ్చును.

(సం.) పి సి. సూర్యనారాయణ
మేనేజింగ్ డైరెక్టరు.

తూర్పు ప్రాంతం నదుల అభివృద్ధి

ఢిల్లీలో భారత్ పాక్ ప్రతినిధివరాల చర్చలు

న్యూఢిల్లీ, మే 13:

భారత పాకిస్తాన్ దేశాల నిపుణులు నేడు నూడు గంటలు సమావేశమై తూర్పు ప్రాంతపు నదుల అభివృద్ధి గురించి "సాధారణ" రీతిలో సంభాషణలు జరిపారని అధికార రీత్యా ప్రకటింపబడింది. సంభాషణలు మైత్రిపూర్వకంగా జరిగినవని భారత అధికార వర్గాలు తెలియజేసినవి.

1961 లో ప్రారంభమయిన యీ వరుస సంభాషణలు యిప్పుడు ఎలుబడిన వరుస జరుగుతున్నవి. ఈ సంభాషణలు నాల్గు రోజులు జరుగునాయి. ఉభయదేశాల ప్రతినిధివర్గాలలోని సభ్యులు అందరూ నేటి సంభాషణలకు హాజరైనారు.

భారతీయ ప్రతినిధివర్గానికి గంగామైదానం కమిషనర్ శ్రీ బలేశ్వర్‌నాథ్ నాయకత్వం వహించారు. కలకత్తా పోర్టు ట్రస్టుకు, ఫరక్కా బరాజికి చెందిన నిపుణులు యిందులో వున్నారు. (పమంబంలోని అన్ని బరాజీలలోకి ఫరక్కా బరాజ చాలపెద్దదీ, క్లిష్టతతోకూడినదీ అని తెలుస్తున్నది.

పాకిస్తానీ ప్రతినిధివర్గానికి పాక్ పరిశ్రమలు, సమాచారపరుల మంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీ సయ్యద్ సజ్జాద్ జాఫ్రీ నాయకులు. కొందరు నిపుణులతోపాటు యీ ప్రతినిధి వర్గంలో పాక్ విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, భారత్ నిఘాగం డైరెక్టరు కూడా వున్నారు.

తూర్పువైపుకు నదులను రెండుదేశాలూ వినియోగించుకోటం గురించిన వ్యవహారం మొత్తంపై ఉభయదేశాల ప్రతినిధివర్గాలూ రేపు తీవ్రమైన చర్చలకు దిగుతాయని భావిస్తున్నారు.

ఫరక్కా బరాజి వ్యవహారంపై ఎక్కువగా కేంద్రీకరించాలని పాకిస్తాన్ భావిస్తున్నది. ఈ బరాజీలో మూడింట రెండు వంతులు, హెడ్‌వర్క్సు మొదలైన పనులు పూర్తి అయినవి. బరాజి నిర్మాణం 1970—71కి పూర్తి కావాలని నిర్ణయించబడింది. అప్పుడు యీ బరాజి గంగానదిలోని 40 వేల క్యూసెక్కుల నీటిని భాగీరథి (హుగ్లి)లోనికి మళ్ళిస్తుంది. తద్వారా కలకత్తా రేవు మేటవేసుకునిపోయే (పమాదంనుంచి రక్షించబడుతుంది.

—:o:—

శివపురంలో అగ్నిప్రమాదం

నాలుగు లక్షల విలువగల ఆస్తి నష్టం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, మే 13: పశ్చిమ గోదావరి జిల్లా యెండగల్లి గ్రామ శివారు శివపురంలో 10వ తేదీన ప్రమాదవశాత్తు సంభవించిన ఘోరమైన అగ్నిప్రమాదంలో నాలుగు లక్షల రూపాయల విలువగల ఆస్తి బూడిద పాలు అయింది.

పశ్చిమ కేంద్ర కార్యాలయానికి చేరిన వర్తమానాన్నుబట్టి సరించి 20 ఇళ్లు పరుపరుచబడ్డాయి అయినాయని, కొన్ని పశువులుకూడా మంట లకు ఆహుతి అయినాయని తెలుస్తున్నది.

కృష్ణాజిల్లా నందిగామ సమీపంలోని కొంబూరులో జరిగిన అగ్నిప్రమాదంలో నేలు బస్తాల ధాన్యంతో సహా రెండు లక్షల విలువగల ఆస్తి నష్టమైంది. 15 ఇళ్లు కాలిపోయాయి.

—:o:—

మైసూరు లెజిస్లేచర్

కాంగ్రెసు నాయకుడు

నేడే ఎన్నిక తేదీ ప్రకటన

బెంగుళూరు, మే 13: మైసూరు శాసన సభ కాంగ్రెసుపార్టీ నాయకుని ఎన్నికకు సంబంధించిన తేదీ నేడు ప్రకటిస్తారు.

ఢిల్లీ వెళ్లడానికి ముందుగా తాము ఒకరి ద్వారా సంప్రదించామని, ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప పత్రికావిలేఖరులకు చెప్పారు. సాధ్యమైతే ఏకగ్రీవంగా ఎన్నిక జరుగుతుంది. లేకపోతే ప్రజాస్వామిక పద్ధతులద్వారా ఎన్నిక జరుగగలదన్నారు.

కాంగ్రెసు అధ్యక్షుడుగా తమరు ఈ ఎన్నిక తతంగానికి దూరంగా ఉండాలని కొందరి అభిప్రాయమని చెప్పగా నేను వోటు చేయవలసి ఉంది గనుక ఎవరినో ఒకరిని ఎన్నిక చేయవలసి ఉంటుందని శ్రీ నిజలింగప్ప అన్నారు.

మంచి మంత్రివర్గం నెలకొనేటట్లు చూడడం కాంగ్రెసు అధ్యక్షునికి అవసరమన్నారు. పరిస్థితంతోనయినా తాము ఆసక్తి కనపరచవలసి ఉందన్నారు. పార్టీనాయకుడుగా యోగ్యుడు, నిజాయితీపరుడు ఉండడం తమ వాంఛితమన్నారు.

పాఠశాలలలో సైన్సు విద్యాబోధనలో మార్పు

విద్యాశాఖ డైరెక్టర వెల్లడి

హైదరాబాద్, మే 13: విజ్ఞానశాస్త్రంలోని ఫిజిక్సు, కెమిస్ట్రీ, బయాలజీ మొదలైన వివిధ ప్రత్యేక విషయాలన్నిటిలోను విద్యార్థులకు వేర్వేరుగా శిక్షణ యివ్వబడేవిధంగా పాఠశాలలలో విజ్ఞానశాస్త్ర బోధనలో ప్రధానమైన సంస్కరణ తెచ్చేవిషయం పరిశీలనలో వున్నది.

ఉస్మానియా యూనివర్సిటీలో, సైన్సు, గణితాలకు సంబంధించిన మేనా పాఠశాలను ప్రారంభంచేస్తూ విద్యాశాఖ డైరెక్టరు శ్రీ సిహెచ్. బుల్లయ్య పై విషయం వెల్లడించారు.

సామాన్య శాస్త్రంలో ఏయేవిషయాలను గలిబిలిగా కలిపి చదివే పద్ధతిమాని, పైవిధమైన కార్యక్రమానికి అనుగుణంగా నూతన సిలబసును రూపొందించుటకు రాష్ట్రాన్యాయసమితి నైజ్ఞానికసంస్థ నిపుణులు కృషి చేస్తున్నారని శ్రీ బుల్లయ్య వెల్లడించారు.

సమితి నైజ్ఞానికసంస్థ నిపుణులు రూపొందించిన సిలబసును ఢిల్లీలో 6వ 7వ తరగతులలో ప్రయోగాత్మకంగా అమలుచేసిచూడటం జరిగిందని ఆయన చెప్పారు.

నిపుణుల తయారు చేసిన సిలబసును కొద్ది పూర్తుచేసి ఆ పూర్తుచేసిన సిలబసుపై ఆంధ్రప్రదేశ్‌లో రెండు చర్చాసదస్సులు సర్వ హింపబడినవని ఆయన తెలిపారు.

ఈ కొత్తపద్ధతిని త్వరగా ప్రవేశపెట్టాలని, యిది జరగకపోతే, మనం వెనుకబడిపోగలమని ఆయన హెచ్చరించారు.

—:o:—

కొత్త విషయాలు లేని ప్రకటన

హారిమన్ ప్రసంగంపై

హనోయ్ ప్రతినిధి వ్యాఖ్య

పారిస్, మే 13: అమెరికా, ఉత్తర వియత్నాంల మధ్య నేడిక్కడ జరిగిన విస్తృత సమావేశంలో అమెరికా ప్రతినిధి శ్రీ హారిమన్ చేసిన ప్రకటనలో తమకు ఎలాంటి కొత్త అంశాలు కన్పించలేదని ఉత్తరవియత్నాం ముఖ్య ప్రతినిధి క్యుయెన్ థూయా పేర్కొన్నారు.

ఈ విషయాన్ని హనోయ్ ప్రతినిధివర్గం ప్రతినిధి విలేకరులకు తెలియజేశారు.

శ్రీ క్యుయెన్ విస్తృత సమావేశంలో మొదట 9.4 గంటలసేపు (గ్రీనిచ్ కాల మానం) 11.25 వరకు ప్రసంగించారని, పిదప శ్రీ హారిమన్ 11.25 నుంచి 12.25 వరకు మాట్లాడారని, శ్రీ క్యుయెన్ తిరిగి పెక్కునిముషాలపేపు ప్రసంగించారని ఆ ప్రతినిధి చెప్పారు.

అమెరికా వాదాలను ప్రచారాన్ని వియత్నాం ప్రజలు, ప్రపంచంలోని అమెరికాలోని శాంతి కాముకులు ఇదివరకే తిరస్కరించారని ఆయన అన్నారు.

ఉత్తరవియత్నాంపై బాంబింగ్‌ను నిలిపివేయడానికి అమెరికా నిరాకరిస్తే, ఈ చర్చలకు ఉత్తర నియత్నాం స్వస్తి చెప్పగలదా అని అడగ్గా సూటిగా సమాధానమివ్వడానికి ఆ ప్రతినిధి తిరస్కరించారు.

అమెరికాగనుక బాంబింగ్ విరమణలో పైఫలం చెందినట్లయితే ప్రపంచ ప్రజలు, అమెరికన్ ప్రజలు అమెరికా ప్రభుత్వాన్ని ఖండించగలరని, బాంబింగ్ విరమించాలని కోరేందుకు వారు తమ కృషిని తీవ్రతరం చేయగలరని ఆయన అన్నారు.

మే 20 న పంజాబ్ అసెంబ్లీ సమావేశం

గవర్నరుకు ముఖ్యమంత్రి సలహా

న్యూఢిల్లీ, మే 13: మే 20వ తేదీన పంజాబ్ అసెంబ్లీని సమావేశపరచవలసిందని గవర్నరుకు సలహా నిచ్చినట్లు తమ నిర్ణయించుకొన్నామని పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ గిల్ ఇవాళ ప్రకటన చేశారు.

రాష్ట్ర ఖజానానుండి నిధులను తీసుకొని వినియోగించుకొనుటకు పంజాబ్ ప్రభుత్వానికి అనుమతినిస్తూ సుప్రీం కోర్టు ఉత్తర్వు నిన్న కొట్టివేసుటకి, ప్రధానమంత్రి శ్రీ ఇందిరా గాంధీ, కాంగ్రెసు నాయకులను శ్రీ గిల్ కలుసుకొని తమ మంత్రివర్గానికి మద్దతు కొనసాగించవలసిందిగా కోరారు.

పంజాబ్ అసెంబ్లీలో కాంగ్రెసు పార్టీ తమకు మద్దతుగా వుండగలదని తాము కలుసుకున్న కాంగ్రెసు నాయకులందరూ హామీ యిచ్చారని, ఆ తర్వాత విలేకరులతో మాట్లాడుతూ శ్రీ గిల్ తెలియజేశారు.

"మే 20వ తేదీన మా సంఖ్యాధిక్యతను నిరూపించుకొంటాము" అని ఆయన అన్నారు.

—:o:—

గిల్ రాజీనామాయే పరిష్కార మార్గం

పంజాబ్ గవర్నరుకు

కాంగ్రెసు శాసనసభ పార్టీ నాయకుడు రాలేవాలా సూచన

చండీఘర్, మే 13: పంజాబ్‌లో ప్రస్తుతం ఏర్పడిన రాజ్యాంగ ప్రతిష్టంభనకు, గిల్ మంత్రివర్గం రాజీనామా ఒక్కటే పరిష్కార మార్గం అని రాష్ట్ర శాసనసభ కాంగ్రెసు పక్షం నాయకుడు శ్రీ గియాన్‌సింగ్ రారేవాలా రాష్ట్ర గవర్నరు డాక్టర్ డి. సి. పవాతేకు సూచించినట్టు తెలుస్తోంది. శ్రీ రారేవాలా గవర్నరుతో నేడు ఒక గంటసేపు సమావేశం అయినారు.

రాష్ట్ర శాసనసభను రద్దుచేయరాదని, రద్దుచేయకుండా ఉత్సుకతతో కూడిన సందిగ్ధస్థితితో శాసనసభను వుంచాలనికూడా కాంగ్రెసు శాసనసభాపక్షం నాయకుడు గవర్నరుకు సూచించారు.

శ్రీ రారేవాలాతెంట కాంగ్రెసు శాసన సభాపక్షం ఉపనాయకుడు శ్రీ బ్రిఘాన్ కూడా వున్నారు.

—:o:—

అస్సాం భవితవ్యంపై కేంద్రం ప్రతిపాదనలు

ముఖ్యమంత్రి చాలిహా తన మంత్రివర్గంతో చర్చించగలరని వెల్లడి

న్యూఢిల్లీ, మే 13: అస్సాం పునర్వ్యవస్థీకరణకు కేంద్రం చేసిన నూతన ప్రతిపాదనలు తమ మంత్రివర్గంతో సంప్రదించనిదే అంగీకరింపజాలమని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బి. పి. చాలిహా నేడిక్కడ కేంద్ర నాయకులకు చెప్పినట్లు తెలుస్తున్నది.

శ్రీ చాలిహా, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధిని దేశీయాంగమంత్రి శ్రీ చవాన్‌ను, ఉభయులను ఒకేసారి నేడు కలుసుకున్నారు. రేపు ఉదయం ఆయన గౌహతి వెడుతున్నారు.

అస్సాంరాష్ట్ర పునర్వ్యవస్థీకరణపై, కేంద్రం నూతన ప్రతిపాదనలను ఆయన తమ మంత్రివర్గం అభిప్రాయం కేంద్రానికి తెలియజేసే నిమిత్తం మంత్రివర్గ సభ్యులకు సమర్పిస్తారు.

ఆయన జాతీయ అభివృద్ధి మండలి, మే 17న జరిగే సమావేశానికి హాజరయేందుకు 16వ తేదీకి యిక్కడకు తిరిగివస్తారు.

—:o:—

ఘంటసాలలో అగ్నిప్రమాదం

14 పాకలు, 3 గడ్డివాములు దగ్ధం

బందరు, మే 13: దివితాలూకా ఘంటసాల హరిజనవాడలో నేడు జరిగిన అగ్నిప్రమాదంలో 14 యిండ్లు, 3 గడ్డివాములు దగ్ధం అయ్యాయి. ఇక్కడి అగ్నిమాపకదళాధికారి శ్రీ వి. మురహరిరావు ఆధ్వర్యాన ఒక బృందం వెళ్లి మంటలు అదుపులోకి తెచ్చారు.

(స్వ. వి)

—:o:—

నిజాం నీటి పన్ను బకాయిలు

హైదరాబాద్, మే 13: 1948 నుంచి మంచినీటి సరఫరా పన్ను బకాయిపడిన నిజాం నుంచి 14 లక్షల రూపాయలు రావలసినట్లు రాష్ట్ర ప్రభుత్వము పేర్కొన్నది. మాజీ సంస్థానాధీశులు సమకూర్చిన సౌకర్యాలు అనుసరించి తమకు మంచినీటి సరఫరా ఉచితంగా జరగాలని నిజాం పేర్కొంటున్నారు.

మంచినీటి పన్ను బకాయి, విద్యుచ్ఛక్తి వాడకం బకాయి, అస్తి పన్ను విషయంలో కేంద్రముతో రాష్ట్రప్రభుత్వం ఉత్తరప్రత్యుత్తరాలు జరుపుతున్నదని తెలుస్తున్నది.

—:o:—

వేములవాడలో రెండు సత్రములు

హైదరాబాద్, మే 13: కరీంనగర్ జిల్లా వేములవాడలో గత బుధవారమునాడు పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ టి.వి. గురుమూర్తి రెండు సత్రములను ప్రారంభోత్సవం చేశారు. [illegible]

ఈ రెండు సత్రాలను వేములవాడ రాజరాజేశ్వరీ దేవస్థానంవారు కట్టించారు. సికింద్రాబాద్‌కు చెందిన శ్రీ వెంగళ పానుమంతరావు పై మొత్తంలో 25 శాతం [illegible]

గోపవరపుగూడెం అగ్నిబాధితులకు ఆర్థిక సహాయం

మంత్రి శ్రీ నరసింహారావు వెల్లడి

విజయవాడ, మే 13: గోపవరపుగూడెం అగ్నిబాధితులకు రెడ్ క్రాస్ సంస్థ సహాయంతో, ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరుగుతుందని, ఈ విషయంలో అవసరమైన చర్యలు తీసుకోవలసిందిగా జిల్లాకలెక్టర్‌కు ఆదేశించినట్లు రాష్ట్ర ఎలక్ట్రిసిటీ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు నేటిరాత్రి ఇక్కడ తెలియజేశారు.

శ్రీ నరసింహారావు నేడు గోపవరపుగూడెం గ్రామాన్ని సందర్శించారు. అగ్నిబాధితులను పరామర్శించారు.

గోపవరపుగూడెంలో యిప్పుడు మంచి నీటికి చాలా కొరతగా వుంది. ఆ గ్రామానికి లారీలద్వారా మంచినీటిని సరఫరా చేయుటకు పెంచగా విజయవాడ పురపాలక సంఘం అంగీకరించినట్లు తాను అడిగినట్లు మంత్రి తెలిపారు. పైప్లైనులద్వారా అందజేయడానికి వదిలివుంచి పైప్లైనులు ఆ గ్రామంలో పూడికలు జరిగిన ఉన్నాయి.

స్థానిక ప్రభుత్వ అధికారులతో ఆయన ఎమర్జెన్సీ ఎయిర్ కండిషన్‌చేసే పనులూ సరిచేసి, అవసరమైన విద్యుచ్ఛక్తిని ప్రభుత్వం సరఫరా చేయగలదని ఆయన తెలిపారు.

మృతుల సంఖ్య

గోపవరపుగూడెం పెండ్లిపందిరి అగ్నిప్రమాదంలో మరణించినవారి సంఖ్య 70 అని నేటిరాత్రి అధికారయుతంగా తెలిసింది.

శనివారంనాడు ఆసుపత్రిలో చేర్చబడ్డ 53 మందిలో 14 మంది మరణించారని, 23 మంది కోలుకొంటున్నారని, వారిలో యిద్దరు పరిస్థితి [illegible] అయినప్పటికి చికిత్సచేసి పంపివేశామని ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కె. ఎల్. రెడ్డి తెలిపారు.

రాష్ట్రపతి సంతాప సందేశం

న్యూఢిల్లీ, మే 13: ఆంధ్రప్రదేశ్‌లోని ఒక గ్రామంలో (గోపవరపుగూడెం) అగ్నిప్రమాదంలో అనేకమంది మరణించినట్లు విని తాను దిగ్భ్రమ చెందానని, ఎంతో విచారించానని రాష్ట్రపతి డా. జాకీర్ హుసేన్ ఒక సంతాప సందేశంలో తెలియజేశారు.

మృతుల కుటుంబాలకు, గాయపడినవారికి తన సంతాపాన్ని, సానుభూతిని తెలియజేయవలసిందిగా రాష్ట్ర గవర్నరును ఆయన కోరారు.

ముఖ్యమంత్రి సంతాపం

గోపవరపుగూడెం అగ్నిప్రమాదం నార్త్ పిని తాను నిశ్చేష్టుడనయ్యానని, ఈ ప్రమాదం తనకు ఎంతో విచారాన్ని కల్గించినదని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి తమ సంతాపసందేశంలో పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు ఆయన సంతాపాన్ని తెలియ

పారిస్‌లో వియత్నాం శాంతి చర్చలు ప్రారంభం

సైనిక మండలం ప్రతిపత్తి పునరుద్ధరణకు అమెరికా ప్రతినిధి హారిమన్ సూచన

పారిస్, మే 13: వియత్నాంలో శాంతి సాధనకోసం అమెరికా, ఉత్తర వియత్నాంలమధ్య అధికారస్థాయిలో పరిత్రాత్మకమైన సమాలోచనలు నేటి మధ్యాహ్నం మూడుగంటలకు ఇక్కడ ప్రారంభమైనాయి. వియత్నాంలో శత్రు చర్యలకు స్వస్తి చెప్పే విషయమై ఉభయపక్షాలవారు తమ తమ పూర్వవైఖరులనుపునరుద్ఘాటించారు.

ఉభయప్రతినిధివర్గాలవారుమొత్తంమూడు గంటలపేపు సమాలోచనలు జరిపారు. తిరిగి బుధవారంనాడు సమావేశం కావాలని నిర్ణయించుకున్నారు. బహుశా రేపు ప్రభుత్వాలతో సంప్రతించేందుకు వీలుగా సమావేశాన్ని యిలా వాయిదా వేసివుండవచ్చు.

సైనికంగా నిష్క్రమణం చూపించవలసిందిగా శ్రీ హారిమన్ తన ప్రసంగంలో ఉత్తరవియత్నాంకు విజ్ఞప్తి చేశారు. యుద్ధతీవ్రతను తగ్గించేందుకు వీలుగా పరస్పరం పాల్గొంటున్న రెండువర్గాలను విడదీయవలసి వుందని ఆయన చెప్పారు.

"శాంతిసాధనకుగాను మీరు మీకున్న వివిధమైన నిర్మాణాలను చూపించగలరు అని మేము అడుగుతున్నాము" అని అన్నారు శ్రీ హారిమన్.

"ఉత్తరాదినుంచి దక్షిణానికి తరలింపబడిన సంఖ్యలో సేనలను, సామగ్రులను తగ్గించడానికి మీ ప్రభుత్వం నిర్ణయించుకొన్నదనుకు మా ఆందోళనను మనస్సులోనే వుంచుకోలేము. అంతేకాదు మీ సేనలు నిష్పాక్షిక మండలం మీదుగా మా సైనికదళాలపై కాల్పులను కొనసాగిస్తున్నాయి. నిష్పాక్షిక మండలం నిజమైన నిష్పాక్షిక మండలంగానే వుండాలి. అందుకు ఆ మండలానికి దానిపూర్వస్థితిని తీసుకొనివారవడం, ఉభయపక్షాల పరస్పర విశ్వాసానికి, ముఖ్యమైన పరీక్ష కాగలదు. ఇది న్యాయసమ్మతమైన పరిష్క అని మేము విశ్వసిస్తున్నాము. ఈ పరీక్షలో పాల్గొనడానికి మేము సిద్ధంగా వున్నాము" అని శ్రీ హారిమన్ స్పష్టం చేశారు.

శ్రీ హారిమన్ ప్రారంభ ప్రకటనను నేటి ప్రారంభ సమావేశం ముగిసిన 30 నిముషాల అనంతరం అమెరికన్ ప్రతినిధివర్గంవారు పత్రికలకు విడుదల చేశారు.

ఉత్తరవియత్నాం ముఖ్యప్రతినిధి క్వుయెన్ థూయా ప్రసంగాన్ని కూడా థూయా ముఖ్య ప్రతినిధి ఒక పత్రికా గోష్ఠిలో చెప్పడం జరిగింది.

శ్రీ థూయా తన ప్రసంగంలో "అమెరికా ఒకవైపు శాంతిప్రతిపాదనలను చేస్తూమరొకవైపు యుద్ధం అనేమార్గాన్ని అనుసరించడాన్ని కొనసాగించినంతకాలం వియత్నాం ప్రజలు తమ పోరాటాన్ని కొనసాగిస్తారని పేర్కొన్నారు.

అమెరికా చేసిన మిథ్యావాదాన్ని శ్రీ థూయా త్రోసిపుచ్చారు. ఉత్తరవియత్నాం ప్రతినిధి 100 నిముషాలపేపు (అనువాదం సమయంతో సహా) ప్రసంగించారు. వియత్నాంపై అమెరికా దురాక్రమణ గురించి ఆయన సమగ్రమైన సమీక్ష చేశారు.

ఈనాటికి కూడా అమెరికా విమానాలు ఉత్తరవియత్నాంలోని దక్షిణాది ప్రాంతంలో 17—17 అక్షాంశరేఖలమధ్య 4500000 మంది ప్రజలు నివసిస్తున్న ప్రదేశాలపై బాంబులు వేయడాన్ని కొనసాగిస్తున్నాయని ఆయన అన్నారు.

అమెరికా గూడచారి విమానాలు యిప్పటికీ హనోయ్‌పైగా సంచరిస్తున్నా యన్నారు.

"ఇతర యుద్ధచర్యలమాదిరిగానే బాంబింగ్ కూడా విరమణ జరగాలి. వియత్నాం డెమొక్రటిక్ రిపబ్లిక్ ప్రభుత్వం కోరుతున్న న్యాయమైన కోర్కె యిది" అని ఆయన చెప్పారు.

శ్రీ క్వుయెన్ థూయా వియత్నాం సమస్య పరిష్కారానికి తమ ప్రభుత్వ ప్రతిపాదనను వివరించారు. శాంతి, సర్వజనీన ప్రతిపత్తి, సమైక్యత, ప్రాదేశిక సమగ్రతలకు సంబంధించి హనోయ్ ప్రభుత్వం తన వైఖరిని నాలుగు అంశాలలో యిదివరకే తేల్చిచెప్పినదని ఆయన అన్నారు.

దక్షిణవియత్నాం జాతీయ సంఘటనకూడా ఒక రాజకీయ కార్యక్రమాన్ని రూపొందించినదని, వియత్నాం సమస్యకు న్యాయమైన రాజకీయ పరిష్కారాన్ని సాధించడానికి ఇది ప్రాతిపదిక కావాలి అయన వాదించారు.

అమెరికానుంచి స్పష్టమైన అనుకూలమైన సమాధానం రాగలదనే ఆశాభావంతో తాము ఇక్కడకు వచ్చామన్నారు.

శ్రీ హారిమన్ సమాధానమిస్తూ, శాంతి కృషిని ప్రారంభించడానికి మనం ఇక్కడ సమావేశమైనామన్నారు. విభేదాలను పరిష్కరించుకోడానికి యుద్ధ రంగంగాక, సమావేశం వేదికయే సరియైనదని తాము ఎల్లప్పుడూ భావిస్తామన్నారు.

"తీవ్రమైన చర్చలు జరపడానికి లుంగా వాలాలోజలు మన ముందున్నాయి. యుద్ధం మూలంగా జనించిన విద్వేషం మన మధ్య అనుమానాన్ని అపనమ్మకాన్ని సృష్టించింది. ఈ చర్చలు తీవ్రమైన స్థాయిలో పుంజుకుంటున్నవి చేయడానికి మనవన్నా మేము శాయశక్తులా కృషిచేస్తాము. మార్చి 31వ తేదీన ఉత్తర వియత్నాంపై బాంబింగ్‌ను పరిమితంచేస్తూ అధ్యక్షుడు జాన్సన్ ఉత్తరువు చేశారు. అప్పటి నుంచి మా నిర్గమాచర్యకు అనుగుణంగా ఉత్తర వియత్నాం ఏదైనాచర్య తీసుకొంటుందేమోనని ఎదురుచూశాము" అని శ్రీ హారిమన్ చెప్పారు.

అమెరికా ఉత్తరవియత్నాం ప్రతినిధుల మధ్య 'అధికారపూర్వకమైన సంభాషణల' మొదటి సమావేశం భారతీయ కాలమానం ప్రకారం నేటి సాయంకాలం 6—15 గంటలకు ముగిసింది. అంటే మొత్తం మూడు గంటల 15 నిముషాలపేపు చర్చలు జరిగాయి.

అమెరికా ప్రతినిధి శ్రీ హారిమన్ చర్చల అనంతరం విలేకరులతో మాట్లాడుతూ చర్చలో పాల్గొన్న ఉభయవర్గాలు పరస్పర విధాన ప్రకటనలను బహిరంగం అందజేసుకొన్నాయన్నారు. వాతావరణం సక్రమంగా వ్యాపార పరంగా వున్నదన్నారు.

ప్రారంభ ప్రకటనలపై లోతుగా చర్చ జరిగినదన్నారు.

బుధవారంనాడు తిరిగి సమావేశమయ్యే లోపున ఒకరి ప్రకటనలను మరొకరు పరిశీలించడానికి అంగీకారం కుదిరిందన్నారు.

ఉత్తరవియత్నాం ముఖ్యప్రతినిధి శ్రీ క్వుయెన్ థూయా సమావేశం హాలునుంచి చేతులూపుతూనవ్వుతూ బయటకు వచ్చారు. అయితే చర్చలపై ఎలాంటి వ్యాఖ్యానాలు చేయలేదు.

సమావేశం హాలుముందు సమకూడిన 300 మంది జనం, అమెరికా ప్రతినిధివర్గం బయటకువచ్చినప్పుడు మౌనంగా వుండి, ఉత్తరవియత్నాం ప్రతినిధివర్గం బయటకు రాగానే పెద్దపెట్టున హర్షధ్వానాలు చేశారు.

సభా ప్రారంభం విశేషాలు

అగ్రేయాసియాలో శాంతిసాధనావకాశాలను గురించి ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న అమెరికా, ఉత్తరవియత్నాంల చర్చలు నేటి మధ్యాహ్నం 3 గంటలకు ఇక్కడ ప్రారంభమైనాయి. అంతర్జాతీయ కేంద్రంలో ప్రారంభమైనాయి. అమెరికా రాయబారి డబ్ల్యు. అవెరెల్ హారిమన్, సమావేశం హాలులోకి నడిచి, అక్కడ వున్న హనోయ్ ముఖ్యప్రతినిధి శ్రీ క్వుయెన్ థూయాని చూసి అడుగడుగ్గరకు వెళ్ళి గట్టిగా కరదాలం చేశారు. హనోయ్‌పై 1962లో జరిగిన సమావేశంలో కూడా హారిమన్, థూయాలు కలుసుకొని వున్నారు.

ఉభయులు చర్చలలో ప్రారంభ ప్రకటనలను చేశారు. అయితే పత్రికా విలేకరులు, ఫొటోగ్రాఫర్లు వుండగా మాత్రం ఆ ప్రకటనలను చేయలేదు. పత్రికలవారు ఆరు నిముషాలపేపు మాత్రం లోపల వున్నారు.

ఉత్తరవియత్నాం ప్రతినిధులు పల్లటి ఫ్రెంచి సిట్రోయెన్ కార్లలోను, అమెరికన్, పొడుగాటి అమెరికన్ కార్లలోను వచ్చారు.

క్వుయెన్ థూయా మొదట కారులో నుంచి దిగి, మెట్లపై వేసివున్న ఎర్రతివాచీపై కాస్సేపు నిలబడి అక్కడ చేరిన జనసమూహాన్ని చూసి చేతులు వూపారు. దాదాపు 300 మంది పత్రికా విలేకరులు ఈ చర్చల గురించి వార్తలు సంపాదనికి ఇక్కడకు వచ్చారు.

ఉత్తరవియత్నాం ప్రతినిధివర్గం ఒకడుగు ముందుగాను, అమెరికన్ ప్రతినిధివర్గం ఆ తర్వాత హాలులోపలికి వెళ్ళాలి.

శ్రీ హారిమన్ శ్రీ క్వుయెన్ థూయాలో కరచాలనంచేసి "సుభోదయం! సుప్రభాతమేనా! సుమ్మబ్బి కలుసుకొన్నందుకు ఎంతో సంతోషంగా వుంది!" అని అన్నారు.

చర్చలపై సార్వత్రిక సమ్మె ప్రభావం

ఫ్రాన్సులో 24 గంటలపేపు జరిగిన సార్వత్రికసమ్మె ప్రభావం అమెరికా, ఉత్తరవియత్నాం ప్రతినిధుల ప్రారంభ సమావేశంపై పడలేదు.

రెండు ప్రతినిధివర్గాలు ఇవ రెండు మూడు నిముషాలలో అంతర్జాతీయ కేంద్రానికి వస్తూరగా విద్యుచ్ఛక్తి సప్లయి పునరుద్ధరించబడింది.

ఎగువ కృష్ణాప్రాజెక్టు

కొత్త పథకానికి మైసూరు ఆమోదం

బెంగుళూరు, మే 14—ఎగువ కృష్ణా ప్రాజెక్టుకు సవరించిన పథకాన్ని మైసూరు మంత్రివర్గం నేడు ఆమోదించింది.

20 లక్షల ఎకరాల సాగులోకి వస్తుంది. లక్షమట్టి, నారాయణ పూర్‌లవద్ద రెండు ఆనకట్టలు నిర్మిస్తారు. కేంద్ర జల విద్యుత్ సంఘంవారు ఈ కొత్త పథకాన్ని ఆమోదించారని తెలుస్తున్నది.

ఈ పథకానికి 148 కోటి వ్యయం కాగలదని అంచనా.

—:o:—

కరీంనగర్‌లో నేత్ర చికిత్స

19 వ తేదీన ఆరోగ్యమంత్రిచే శిబిరానికి ప్రారంభోత్సవం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, మే 14: హైదరాబాదులోని సరోజినీదేవి కంటి ఆసుపత్రివారు ఒక నెలరోజులు కరీంనగర్‌లో నేత్రచికిత్సా శిబిరం నిర్వహిస్తారు. ఈనెల 19 నుంచి ఈ శిబిరం ప్రారంభమవుతుంది. ఆరోగ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ప్రారంభోత్సవం చేస్తారు.

నేత్ర సంబంధమైన వ్యాధులకు ఈ శిబిరంలో చికిత్స చేస్తారు. డాక్టర్ పి. శివారెడ్డి వంటి ప్రముఖులు ఆపరేషన్లు కూడా చేస్తారు. ఆసుపత్రిలో చేరి చికిత్స పొందేవారికి ఉచితంగా లోపలి సరఫరా చేస్తారు. అవసరమైనవారికి అద్దాలు కూడా ఉచితంగా యిస్తారు.

శ్రీశైలం ఆలయ గోపుర నిర్మాణం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, మే 13 : శ్రీశైలంలో భ్రమరాంబా ఆలయం వెనుకవున్న ద్వారపు వద్ద బ్రహ్మానందరాయ గోపురం దాదాపు పూర్తిగావచ్చినదని, ఇటీవ గోపురం పునరుద్ధరణపని ప్రారంభమై క్రమంగా కొనసాగుతున్నదని, శ్రీశైలం దేవస్థానం కొత్త కార్యనిర్వాహకోద్యోగి శ్రీ కె. మురళీధరరావు ఆంధ్ర పత్రిక ప్రతినిధికి చెప్పారు.

దేవస్థానం కార్యాలయంముందు సమావేశ అలంకరణ ఏర్పాటయిందన్నారు.

శ్రీ మురళీధరరావు రెవిన్యూబోర్డులో సహాయ కార్యదర్శిగా ఉండి శ్రీ నీలంరాజు నరసింహారావుపుంచి యీనెల 8వ తేదీ శ్రీశైలం దేవస్థానం కార్యనిర్వాహక ఉద్యోగిగా పదవీస్వీకారం చేశారు.

శ్రీ నరసింహారావు నెల్లూరుజిల్లా దేవాదాయశాఖ సహాయ కమిషనర్‌గా నియుక్తులయినారు.

ఖమ్మంజిల్లా సుడిమళ్ళ

పి. సి. సి. ఎన్నికల కార్యక్రమం

హైదరాబాద్, మే 13 : ఖమ్మంజిల్లా సుడిమళ్ల పి.సి.సి. నియోజకవర్గం ఎన్నిక ప్రదేశ్ కాంగ్రెసురిటర్నింగ్ అధికారి శ్రీ రొండా నారాయణరెడ్డి, ఎం.ఎల్.సి. ఈ దిగువ కార్యక్రమం ప్రకారము నిర్వహిస్తారు.

నామినేషన్ల స్వీకరణకు తుది గడువు ఈ నెల 21వ తేదీ సాయంత్రం నాలుగు గంటలు. ఖమ్మం డి.సి.సి. కార్యాలయం పి.ఆర్.ఓ. స్వీకరిస్తారు. ఉపసంహరణకు ఆఖరు తేదీ ఈ నెల 22వ తేదీ. పోటీ ఉంటే పోలింగ్ 29వ జరుగుతుంది. 30 తేదీన లెక్కింపు, ఫలితాల ప్రకటన జరుగుతాయి.

సూగర్భ సంపదల సర్వేకు ఉపగ్రహ ప్రయోగం

అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ పరిశీలన

కేప్ కెన్నెడీ, (ఫ్లోరిడా), మే 14— ఉపగ్రహాల్లో తక్కువ ఖర్చుతో భూగర్భ సంపదల సర్వేకు గల అవకాశాలను గురించి అమెరికా సంస్థ ఒక సమగ్ర పరిశీలనను ప్రారంభించింది.

వాతావరణ శాస్త్రంలోనూ, భూ కొలతల శాస్త్రంలోను ఉపగ్రహాలు బాగా పనిచేస్తాయని రుజువయింది. ఈ రెండు విషయాలలో అడవులు, అడవులు, వ్యవసాయం, భూగోళం, భూగర్భం, సముద్రాలు మున్నగునాటివి సంబంధించినంతకూడా ఒక ఉపగ్రహాన్ని ప్రయోగించడం ప్రయోజనకరమా, కాదో అనే పరిశీలన వస్తుంది.

ఈ విషయంలో జరిపిన ప్రాథమిక పరిశీలన ప్రోత్సాహకరంగా ఉన్నదని జాతీయ అంతరిక్ష పరిశోధనాసంస్థ అధికారి శ్రీహెచ్‌మన్ ఇనెల్ తెలిపారు. అయితే ఈ విషయంలో పెద్ద స్థాయిలో కూడిన కార్యక్రమాన్ని ప్రారంభించడానికి ముందు, ఇటువంటి ప్రయోగాలు కొంత కాలం జరిపి తీరాలని కోరింది.

అయితే భూగర్భ సంపదల సర్వేకు ఉపగ్రహాన్ని ప్రయోగించడంలో అనేక చిక్కులున్నాయన్నారు. ఖనిజ నిక్షేపాలు, భూగర్భ జలాలు, పంటలు, సారవంతమైన భూములు, రాళ్ళపొరలు మున్నగునాటివి సరిగా కనుగొనే పరికరాలను ఏర్పాటుచేయడం, నిర్వహించడం మొదలైన ఖర్చులు మిగులుతాయని ఇబ్బందులు ఉన్నాయి.

వాతావరణంలో సంబంధంగల వ్యవసాయం, నిర్మాణం వంటి కార్యకలాపాలకు ఉపయోగకరంగా ఉండేందుకుగాను 5 నుంచి 10రోజుల వాతావరణాన్ని ముందుగా కనుగొనే కోట్లాది డాలర్ల ఖర్చు తగ్గగలదన్నారు.

భూగర్భ సంపదల సర్వేకు ఉపగ్రహాన్ని ప్రయోగించడంపై పరిశోధనలు సాగించవలసి నదిగా జాతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థను జాతీయ శాస్త్ర విజ్ఞాన అకాడమీ కొంత కాలం క్రితం కోరింది.

ఐ ఎన్.టి.యు.సి. కొత్త అధ్యక్షుడు

అబీదాలీ ఎన్నిక : ప్రధాన కార్యదర్శిగా శ్రీ రామానుజం తిరిగి ఎన్నిక

బొమ్మదాబాదు, మే 13 : పార్టమెంటు సభ్యుడు, మాజీ కేంద్ర కార్మిక ఉపమంత్రి శ్రీ అబీదాలీ వారిచే జరిగిన ప్రత్యేకసమావేశంలో ఐ.ఎన్.టి.యు.సి. అధ్యక్షులుగా ఇటీవ కన్నుమూసిన శ్రీ సంజీవయ్య స్థానంలో ఎన్నికయినారు.

శ్రీ జి. ఎస్. పంతాను అధ్యక్షపదవికి పోటీచేసిన ప్రతిపాదన, చివరి నిముషంలో అధ్యక్షుడు శ్రీ వి. వి. గిరి సూచించిన విజ్ఞప్తిపై ఉపసంహరించుకొనబడింది.

శ్రీ బి. రామానుజం ప్రధాన కార్యదర్శిగా తిరిగి ఎన్నికయారు. ఆయన పేరును శ్రీ కాళీ ముఖర్జీ ప్రతిపాదించారు.

శ్రీ అబీదాలీ పేరును గుజరాత్‌కు చెందిన శ్రీ ఎస్. ఎల్. వాసుదేవ ప్రతిపాదించగా, యు. పి. కి చెందిన శ్రీ రాజేశ్వరప్రసాద్ బలపరిచారు.

శ్రీ నందా పేరును అసోసియేషనుకు చెందిన శ్రీ రామస్వామి ప్రతిపాదించారు. సుర్యపేటకు చెందిన శ్రీ ఛత్వర్‌లాల్ బలపరిచారు. శ్రీ అబీదాలీపేరు ప్రతిపాదించబడినదనికి ముందుగా శ్రీ నందాపేరు ప్రతిపాదించడం జరిగింది.

శ్రీ నందాను నిత కొత్తిరోజులుగా ఎరిగి సంభాషించామనీ, అధ్యక్షపదవిలో వుండటానికి ప్రస్తుతం సిద్ధంగా లేనని శ్రీ నందా తమను లోగడ తెలియచేశారనీ అధ్యక్షస్థానంలో వున్న శ్రీ గిరిపై పెట్టిడించారు. ఆయన విజ్ఞప్తిపై ఆ ప్రతిపాదన ఉపసంహరించుకొనబడింది. శ్రీ అబీదాలీ ఏకగ్రీవంగా ఎన్నికయినట్లు ప్రకటించబడింది.

సాధారణమండలి సమావేశానికి శ్రీ నందా హాజరవలేదు.

—:o:—

షెడ్యూల్డ్ కులాలవారిపై అత్యాచారాలు

న్యాయ విచారణ జరపాలని నిరసనవాద కమ్యూనిస్టుల విజ్ఞప్తి

హైదరాబాద్, మే 13 : వ్యవసాయ కూలీలైనా, షెడ్యూల్డ్ కులాలవారైనా, వెనుకబడిన తెగలవారైనా భూస్వాములు జరుపుతున్న అత్యాచారాలపట్ల తీవ్రఆందోళన మరియు నిరసనవాద కమ్యూనిస్టుపార్టీ ఆంధ్రప్రదేశ్ కార్యవర్గంవారు వెలిబుచ్చారు. ఈ సంఘటనలపై దర్యాప్తుకు ఉన్నతాధికార న్యాయ విచారణ సంఘాన్ని నియమించారు.

కందికట్ట హరిజన యువకుని సజీవదహన వృత్తాంతం ఆంధ్రులకు తలవంపులు కలిగించే అంశంగా వీరు తీర్మానం చేశారు.

(యు. ఎన్. ఐ)

మే 20 అసెంబ్లీసమావేశంలో చర్చనీయాంశాలు ఏమిటి?

పంజాబ్ ముఖ్యమంత్రికి సభాపతి లేఖ

చండీఘర్, మే 14—మే 20 వ తేదీన ఏర్పాటు చేయబడుతున్న పంజాబ్ అసెంబ్లీ సమావేశంలో ఏ కార్యక్రమాలు నిర్వహించవున్నదీ తెలియచేయవలసిందిగా విధాన సభ సభాపతి శ్రీ జోగేందర్‌సింగ్‌మాన్, పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ లచ్ఛ్ మణ్‌సింగ్ గిల్‌కు ఇవేళ వ్రాసిన ఒక లేఖలో అడిగారు.

అంతరమయిన, మే 20వ తేదీన అసెంబ్లీని సమావేశపరచవలసిందిగా సలహా యిచ్చారు ముఖ్యమంత్రి శ్రీ గిల్ సమ్మతించినట్లు పంపిన లేఖ సమాధానం శ్రీ జోగేంద్రసింగ్‌మాన్‌కు చేరింది.

శ్రీ గిల్‌కు సభాపతి లేఖను పంపినమీదట, అసెంబ్లీ సమావేశానికి నిర్ణయించబడిన తేదీ సభాపతికి అనుకూలంగా వుండగలదని ఆశిస్తున్నట్టు ముఖ్యమంత్రినుంచి సభాపతికి ఒక సందేశం చేరింది.

ఒక వాయిదాపడి వున్నదా, లేక "ప్రొరోగ్" చేయబడివుందా అనే విషయంలో ఎటూ నిర్ణయించలేక సభాపతి నిరాకరించారు. అయితే "సెషన్స్ ఎట్టి స్థితిలో నిలిపివేయబడినా అదేరోజున వున్నది" అని ఆయన అన్నారు.

రాజేవాలా వైఖరి

"కాంగ్రెసువారు కేవలం తమ సమస్యలు తీర్చు అని శ్రీ గిల్ చెప్పినమాటలు ఆయనకు కాంగ్రెసుపక్షం సంతృప్తి పరచవలసిందే విషయం నేను గట్టిగా ఆలోచిస్తున్నా"నని పంజాబ్ శాసనసభాధ్యక్షుడు నాయకుడు శ్రీ రాజేవాలా నేడు విలేకరులతో చెప్పారు.

శాసనసభా కాంగ్రెసు పార్టీకి విశ్వాసంలేకపోయినందుకు తాము గిల్ రాజీనామా చేయాలని కోరటంలో పొరపాటుగా వ్యవహరించినట్లు కొంటరు చేసిన విమర్శలు శ్రీ రాజేవాలా, కాంగ్రెసు శాసనసభాపార్టీ ఉపనాయకులు శ్రీ ప్రకాశ్, ఉపనాయకులు శ్రీ గుర్‌నామ్ సింగ్ మొదలైనవారి ప్రభుత్వం పదవీస్వీకారం చేసినప్పుడు కాంగ్రెసు శాసనసభ్యులు అధికారులనుంచి ప్రభుత్వాన్ని నడిపిస్తూ, రాష్ట్రం ఏదీ ఆమోదించనలేదన్న విషయం వారు గుర్తుతెచ్చారు. ఆ తరువాతనే నాయకులు చేసిన నిర్ణయానికి పార్టీ సమ్మతి తెలియజేసింది, అని వారు పేర్కొన్నారు.

ప్రస్తుత ప్రతిష్టంభన తొలగించటానికి మే 20న జరిపబడిన అసెంబ్లీ సమావేశం తోచ్చడమాలన్న అభిప్రాయాన్ని పై ఇద్దరు కాంగ్రెసు నాయకులూ తిరిగి వ్యక్తం చేశారు.

ద్రవ్యవినియోగ చట్టాలను కొట్టివేస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పుపట్ల ఏప్రిల్ 1 నుంచి చేసిన ఖర్చులు అసెంబ్లీ, న్యాయబద్ధం చేయగలదా అనేవిషయంలో యిద్దరూ తీవ్రమైన సందేహాలు వెలిబుచ్చారు.

ముఖ్యంగా ఎన్నికలు జరగాలని కోరుతున్నవారు అని అడగ్గా, అభిప్రాయాలు తెలిపిన శాసనసభ్యులు కాంగ్రెసువారు చురుకులూకాదు ముఖ్యంగా ఎన్నికలు కోరటం లేదని శ్రీ రాజేవాలా అంగీకరించారు.

"అయితే ఎన్నికలు జరిగిస్తాయిలే, మేము అందుకు సిద్ధమే" అని అయన అన్నారు.

హైదరాబాదులో సంగీతకచ్చేరి

కుమారి సీత పాడే

("ఆంధ్రపత్రిక" విలేకరి)

హైదరాబాదు, మే 14 : ఇక్కడనున్నలోని కార్మిక సంక్షేమ కేంద్రంలో గత ఆదివారం కుమారి సీత సంగీత కచ్చేరిని త్యాగరాయ గానసభవారు ఏర్పాటు చేశారు. శ్రీ ఏ. పుట్టి, భార్గవశర్మ వయోలిన్, శ్రీ ఎస్. ఎ. సత్యనారాయణ మృదంగం వాయించారు. ఎ. వి. ఎల్. స్వామి డైరెక్టరుగా ఎదవిరుగుడు చేసిన డాక్టర్ ఎ. నీలకంఠరావు ముఖ్య అతిథిగా వచ్చారు.

పల్లవితో కచ్చేరిని ప్రారంభించి శ్రీ నారాయణ అన్న త్యాగరాజ కీర్తనతో సభికులను కుమారి సీత ఆనందపరిచారు.

"సంగీత జ్ఞానము" (త్యాగరాజ) తోడ గిలో పాడబడిన "సుజనరో" శంకరాభరణంలో శ్యామశాస్త్రివారి "నీరోజదళ నేత్ర" అన్న కీర్తనలు అతిస్వచ్ఛంగా ఆమె పాడారు. స్వరపిలో పల్లవి, రాగమాలిక, సురటిరాగంలో కీర్తన, తోడిలో ముత్తుస్వామి రచించినవి. రాగాలాపన చాలా ఉత్కృష్టంగా ఉన్నది. కంటమాధుర్యం అమోఘం ప్రత్యేకం.

డాక్టర్ నీలకంఠరావు కుమారి సీత పాటకచ్చేరిని ప్రశంసించారు.

—:o:—

జనగామ, మే 8: జిల్లా పంచాయతీ అధికారి, ఆర్. డి. ఒంటిలో జిల్లా కలెక్టర్ శ్రీ ఎల్. పాపయ్యయ్య ఇటీవల పంచాయతీ పద్దు సమస్యల విషయమై సమీక్ష చేశారు. జనగాన్, మెట్టపల్లి, పమునూరు పంచాయతీ సమితులు మూటికి మూడుసార్లు సమావేశాలు జరిపినట్లు తెలిపారు.

పారిస్ చర్చలలో ప్రతిష్టంభన తొలగింపునకు రాజీమార్గాలు

పాశ్చాత్య దౌత్యవర్గాల సూచన

పారిస్, మే 14: పారిస్ శాంతిచర్చల ప్రారంభంలో నిర్మితమైన ప్రతిష్టంభన తొలగించడానికి పాశ్చాత్య దౌత్యవర్గాల వారు రెండు రాజీ పద్ధతులను సూచించారు.

వారు: మొదటగా రెండు పక్షాలూ తమ ఉత్తరవియత్నాం చర్చలు కొనసాగించాలి. ఉత్తరవియత్నాంలో ఏర్పడిన ప్రాంతంపై కూడా లేదా పారిస్ ప్రాంతంపై కూడా యుద్ధ విస్తరణ చర్చలు నిలుపుదల గలదు.

రెండవ: యుద్ధ విస్తరణను తగ్గించే విషయంపై చర్చలలో ప్రతిష్టంభన నిర్మితమైనట్లుగా కొత్తదశలోకి (చర్చలు) ప్రవేశించడానికిముందు నిర్మితమవరోధంగా పరిగణిం : కి. విధంగా సరిగణిస్తే యుద్ధతీవ్రత తగ్గించుటకు సంబంధించిన దీర్ఘకాలిక సమస్యలను క్రమముగా పరిశీలించవచ్చు.

యుద్ధ విస్తరణ తగ్గింపు విషయాన్ని పరిశీలించడానికి హనోయ్ ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ థుయి సమ్మతిస్తున్నట్లు సూచనగా తెలియజేసి రు. అయితే బాంబింగ్ విరమణ గురించి అమెరికాతో నిర్దిష్టమైన సమాధానం కోరిన తాము పనిచేస్తున్నామని ఆయన తెలిపారు. చర్చల జరిపి ఏ విధంగా పునరుద్ధరించి చూస్తున్నామని అన్నారు.

ఉభయ పక్షాలకు ఒకరొకరికి సమ్మతం లేకుండా ఏ చర్చలు ప్రారంభించాలని నియమం చేయడానికి పారిస్ పద్ధతులను పరస్పరం అనుసరిస్తున్నారని పరిశీలకులు రాస్తున్నారు.

అమెరికా, దక్షిణ వియత్నామేతరులని అనే ఏ ఒక ఉపసంహరింపకుండా, కొట్లకొలది డాలర్ల ఖర్చుతో నిర్మించినవైన విడిస్థావరాలను సులభంగా విడిచి పెట్టడానికి అంగీకరిస్తుందని తాము విశ్వసించడం లేదని ఉత్తరవియత్నామ్ ప్రభుత్వ ప్రతినిధులు పత్రికురాజ్యాల ప్రభుత్వ ప్రతినిధులతో ఇష్టాగోష్ఠి సంభాషణలలో అన్నారు.

ఉత్తరవియత్నామ్ ఉద్దేశాలను అమెరికా అధికారులు పూర్తిగా అనుమానిస్తున్నారు.

నిట్టనిలువు బద్దలుచేయు ఎంగీకరించక, అమెరికా దాని మిత్రరాజ్యాల హక్కులను బలపరచి, తద్వారా దక్షిణవియత్నామ్‌ను ఏదో విధంగా కాపాడే లక్ష్యంతో పారిస్ చర్చలలో పాల్గొంటుందని అమెరికన్లు అనుమానిస్తున్నారు. వాషింగ్టన్, సైగాన్ ప్రభుత్వాల మధ్య హనోయ్ సృష్టించిన విభేదాలు సమసిపోయేటట్లు చేయడం అమెరికా విధాన నిర్ణేతలకు గట్టు సమస్యగా పరిణమించింది.

పారిస్‌కు ఎదురు ఏ ప్రయోజనం సిద్ధిస్తుందో వచ్చారో తెలుసుకొనే లక్ష్యంతోనే హారిమన్, థుయాలు తమ సత్తుగులను తమ సత్తుగులను ఉపయోగిస్తారు.



గంటల పంచాంగం

శ్రీ కీలకనామ సం. వైశాఖ బ. తదియ 1968 సం. మే 15 బుధవారం. బుధ: తదియ: ఉ. 7.30, చవితి: తె. 4.28, మూల: సా. 5.58, వర్జ్య: సా.4.32 మొదలు 5.58 వరకు., రా.2.47 మొదలు 4.15 వరకు.

1968 సం. మే 16 గురువారం. గురు: పంచమి: రా. 2.2, పూ. షా: సా. 4.1, వర్జ్యం: రా. 11.36 మొదలు 1.7 వరకు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
సరవర యుత్రియమ తన వసంబునకు దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము సకలు ధర్మపథములు కెల్లన్.
(మహాభారతము.)

శ్రీ కీలకనామ సం. వైశాఖ బ. తదియ బుధవారం

పారిస్‌లో మొదటి వరుస

—:o:—

పారిస్‌లో అమెరికా, ఉత్తర వియత్నాం ప్రతినిధుల మధ్య మొదటి వరుస మంతనాలు ముగిశాయి. తిరిగి బుధవారం నాడు ఈ మంతనాలు కొనసాగుతాయి

ఇప్పుడు జరిగిన మొదటి వరుస సమాలోచనలలో ఉభయ పక్షాలున్నూ తమ తమ వాదనలను స్థూలంగా వివరించడం జరిగింది. ఈ వాదాలలో గత చరిత్రను, వర్తమాన సంఘటనల లోనికి ప్రవర్తింపచెయ్యడం అధికంగా గోచరిస్తున్నది. ఒక విధంగా ఇది తప్పదేమోకూడా. అయితే ఇప్పుడు ఇక్కడ ఎవరు దురాక్రమణదారులు, ఎవరు కారు అన్నది నిర్ణయించవలసిన విషయం గాని, నిర్ణయించబడే విషయం గాని కాదు. ఎందు చేతనంటే ఈ విచిత్ర పరిస్థితి వియత్నాం సమస్యలోనే ఉంది. అమెరికావారు వియత్నాంలో దురాక్రమణ జరిపారు అంటే, అమెరికా వారు ఉత్తర వియత్నాంపై బాంబింగ్ మొదలైన వన్నీ నిర్నిబంధంగా ఆపివెయ్యాలి. దక్షిణ వియత్నాంలో ఉత్తర వియత్నాం చేస్తున్న పనులను గురించి ప్రశ్నించ కూడదు. అసలు దానికి దీనికి ముడిపెట్టకూడదు. అక్కడి పోరాటాన్ని అక్కడి జనం సాగిస్తున్నారు. అది వాళ్ళ సంగతి అన్నట్లుగా గోచరిస్తుంది. ఇది ఉత్తర వియత్నాం ప్రతినిధి వర్గం నాయకుని తర్క పద్ధతి యయితే ఉత్కృష్ట లక్షణం అయితే కావచ్చుగాని, అసలు పరిస్థితి కాదు. దక్షిణ వియత్నాంలో ఉత్తర వియత్నాం సైన్యం లేదా? దక్షిణ వియత్నాం గెరిల్లాలకు ఆయుధాలు ఎక్కడినుంచి వస్తున్నాయి? రష్యా ఇస్తున్న ఆయుధాలన్నింటినీ ఉత్తర వియత్నాం తన ఆత్మ రక్షణకోసమే వినియోగం చేసుకొంటున్నదా? దక్షిణవియత్నాంలో పట్టుబడిన ఉత్తర వియత్నాం సైనికుల మాట ఏమిటి?

ఈ మొదలైన చిక్కు ప్రశ్నలు ఇక్కడ చాలా ఉన్నాయి. కాబట్టి ఇప్పుడు దక్షిణ వియత్నాం ప్రభుత్వాన్ని అమెరికా సృష్టించిందన్నట్లు అక్కడి పోరాటం ప్రజల పోరాటం అన్నట్లు మాట్లాడి, వాదించి లాభం లేదు. ఆ పద్ధతి తర్కం కముల్ ఉన్నాయి.

అది అభావం అయినట్లు, ఆ దేశాన్ని గురించి ఇప్పుడు పట్టించుకోవలసినవని లేనట్లుగా ఉంది. ఇది అవాస్తవికమైన వైఖరి. అందువల్ల ఇప్పుడు అప్పట యుద్ధ చర్యల నివారణ విషయము, లేక తగ్గింపు విషయము వచ్చినప్పుడు అప్పట ఉన్న అన్ని పరిస్థితులను దృష్టిలో పెట్టుకొనే వ్యవహరించడం వాస్తవికి పద్ధతిగా గోచరిస్తుంది. అట్లా కాని పద్ధతి పరిష్కార ప్రతిబంధకం అవుతుందే కాని, సార్థకం మాత్రం కాజాలదు.

వియత్నాంలో యుద్ధ తీవ్రత తగ్గడానికి అమెరికా ఏమి పనులు చెయ్యవలసి ఉంటుందో వియత్నాం కూడా అటువంటి పనులనే చెయ్యవలసి ఉంటుంది. అమెరికా తన విమాన దాడులను ఆపాలి అంటే, ఉత్తర వియత్నాం నిస్సైన్య ప్రాంత ఉల్లంఘనను నిలపవలసి ఉంటుంది. దక్షిణ వియత్నాం నుంచి అమెరికా సైన్యాలు ఉపసంహృతాలు కావాలి అంటే, ఉత్తర వియత్నాం దక్షిణ వియత్నాం నుంచి తన బలాలను కూడా ఉపసంహరించవలసి ఉంటుంది. ఇన్నీ జరిగినప్పుడు గాని, వియత్నాం సమస్య పరిష్కార సంబంధమైన సూర్గంలో పడదు.

"దక్షిణ వియత్నాంలో పోరాటాన్ని దక్షిణ వియత్నామీలు సాగిస్తున్నారు. మేము ఇప్పటికు వియత్నాం డెమొక్రాటిక్ రిపబ్లిక్ (ఉత్తర వియత్నాం) ప్రతినిధులము గా వచ్చాము" అని ఉత్తర వియత్నాం ప్రతినిధి ఈ వ్యవహారాన్ని వివరించడానికి ప్రయత్నించినప్పుడు, అది అసలు సమస్యకు శీర్షాసనం వేస్తున్నట్లుగా మాత్రం ఉంది. అంతే గాక ఈ వియత్నాం సమస్యకు సంబంధించిన అసలు వ్యవహారాలను మభ్య పరుస్తున్నట్లుగా కూడా ఉంది. ఈ మాటల అర్థం ఏమిటిగా గోచరిస్తుంది అంటే, అమెరికా వారు ఉత్తర వియత్నాంపై బాంబింగ్ మొదలైన వన్నీ నిర్నిబద్ధంగా ఆపివెయ్యాలి. దక్షిణ వియత్నాంలో ఉత్తర వియత్నాం చేస్తున్న పనులను గురించి ప్రశ్నించ కూడదు. అసలు దానికి దీనికి ముడిపెట్టకూడదు. అక్కడి పోరాటాన్ని అక్కడి జనం సాగిస్తున్నారు. అది వాళ్ళ సంగతి అన్నట్లుగా గోచరిస్తుంది. ఇది ఉత్తర వియత్నాం ప్రతినిధి వర్గం నాయకుని తర్క పద్ధతి యయితే ఉత్కృష్ట లక్షణం అయితే కావచ్చుగాని, అసలు పరిస్థితి కాదు. దక్షిణ వియత్నాంలో ఉత్తర వియత్నాం సైన్యం లేదా? దక్షిణ వియత్నాం గెరిల్లాలకు ఆయుధాలు ఎక్కడినుంచి వస్తున్నాయి? రష్యా ఇస్తున్న ఆయుధాలన్నింటినీ ఉత్తర వియత్నాం తన ఆత్మ రక్షణకోసమే వినియోగం చేసుకొంటున్నదా? దక్షిణవియత్నాంలో పట్టుబడిన ఉత్తర వియత్నాం సైనికుల మాట ఏమిటి?

ఈ మొదలైన చిక్కు ప్రశ్నలు ఇక్కడ చాలా ఉన్నాయి. కాబట్టి ఇప్పుడు దక్షిణ వియత్నాం ప్రభుత్వాన్ని అమెరికా సృష్టించిందన్నట్లు అక్కడి పోరాటం ప్రజల పోరాటం అన్నట్లు మాట్లాడి, వాదించి లాభం లేదు. ఆ పద్ధతి తర్కం కముల్ ఉన్నాయి. కాబట్టి ఇప్పుడు దక్షిణ వియత్నాం ప్రభుత్వం అన్నది లేనట్లు, యదార్థ పరిస్థితులను గమనించి వ్యవహరించ వలసిన అవసరం ఉంది. అమెరికా ప్రతినిధి శ్రీ హారిమన్ ఈ మంతనాలతో శాంతిని సాధించడానికి వచ్చాను అన్నారు. ఉత్తర వియత్నాం ప్రతినిధి గూడా ఏవో కొన్ని విశేషణాలతో బోడించి నా శాంతినే కోరుతున్నాము అంటున్నారు. ఈ విశేషణాలు మంతనాల గట్టిపడం కోసం వచ్చినవే అయి ఉండవచ్చు. కాని వియత్నాంలో యుద్ధ స్థితి కమ్ముకొస్తులు అనుకుంటున్న ధోరణిలో సాగని పరిస్థితిని పునస్కరించుకొని, ఈ గట్టిపడంలో కొంత సూచనను తొంగిచూచే పరిస్థితిని దక్కనరుస్తుందని అనుకోవచ్చు. ఇందు కు పూర్వం కిమూ నిస్తులు సాగించి నట్టి తర్కం కావచ్చు. కాని, యదార్థ పరిస్థితి మాత్రం కాదు.

అందువల్లనే ఇప్పట అమెరికా, ఉత్తర వియత్నాంలు యదార్థ పరిస్థితులను గమనించి వ్యవహరించ వలసిన అవసరం ఉంది. అమెరికా ప్రతినిధి శ్రీ హారిమన్ ఈ మంతనాలతో శాంతిని సాధించడానికి వచ్చాను అన్నారు. ఉత్తర వియత్నాం ప్రతినిధి గూడా ఏవో కొన్ని విశేషణాలతో బోడించి నా శాంతినే కోరుతున్నాము అంటున్నారు. ఈ విశేషణాలు మంతనాల గట్టిపడం కోసం వచ్చినవే అయి ఉండవచ్చు. కాని న

మార్కెట్ ధరలు

విజయవాడ అగ్రికల్చరల్ మార్కెట్ కమిటీ కార్యదర్శి వారు అందచేసిన 13-5-68 నాడు ఇత్తడ్తారులనుండి కొనుగోలుచేసిన వ్యవసాయ సంబంధ వస్తువుల ధరలు—క్వింటాలు ధరల—రూపాయలలో 100 కిలోల గ్రాములు లేదా 220 పౌండ్ల పరిమాణం చొప్పున, ఖరీదులు నమ్మదగినవో ఖరీదుయోగ్యం, పైనలుగా.

ధాన్యం:

సంబర	55—00
జి. ఎ. యు. 24	55—00
యస్. కె. కె.	55—00
కివిటి	55—00
నువ్వులు	55—00
మెట్టనువ్వులు	55—00
మోలకోలకులు	55—00
ఆక్కుళ్ళు	46—00

మిల్లు బియ్యం:

సంబర	86 42
జి. ఎ. యు. 24	86—42
కివిటి	86—42
యస్. కె. కె.	86—42
నువ్వులు	86-42
మెట్టనువ్వులు	86 42
మోలకోలకులు	86 42
ఆక్కుళ్ళు	72—69

జనపనార:

విజయనగరం	1వ రకం	—
	2వ రకం	—
	3వ రకం	—
ఆముదాలవలస	1వ రకం	—
	2వ రకం	—
	3వ రకం	—
కలకత్తాలో:	స్పాట్	127-26

వేరుశెనగ కాయలు:

విజయవాడ	80-04
తెనాలి	82—50
విజయనగరం	—
అనంతపురం	—
చిత్తూరు	—
కడప	87-50
ఆదోనిబాదలవలస	—
మచిలీపట్నం	80-00
నంద్యాల	—
ఆదోని	—

వేరుశెనగ నూనె:

చిత్తూరు	—
కడప	125-00
విజయవాడ	125 00
నంద్యాల	—
విజయ నగరం	—
ఆదోని	—
ఆముదాలవలస	—
మచిలీపట్నం	125-00

వేరుశెనగ నూనె:

చిత్తూరు	245-0
తెనాలి	267—00
అనంతపురం	—
విజయ నగరం	—
నంద్యాల	—
విజయవాడ	260 00
గుంటూరు	264-00
ఆదోని	—
ఆముదాలవలస	—
మచిలీపట్నం	267-00

అపరాలు: కందులు:

విజయవాడ	95—00
రాజమండ్రి	120 00
విజయ నగరం	—
పార్వతీపురం	116 00
ఒంగోలు	—
గుంటూరు	100-00

మినుములు:

విజయవాడ	110-00
రాజమండ్రి	110-00
విజయనగరం	—
ఆముదాలవలస	—
పార్వతీపురం	112-00
ఒంగోలు	—
గుంటూరు	109-00

పెసలు:

విజయవాడ	98-00
రాజమండ్రి	111-00
గుంటూరు	105-00
విజయనగరం	—
ఆముదాలవలస	—
ఒంగోలు	—
పార్వతీపురం	110-00

శనగలు:

విజయవాడ	85—00
గుంటూరు	85-0
విజయ నగరం	—

జీడిపప్పు:

పేటపాలెం మెరికన్ రకం	—
ఇండియన్	—
బద్దలు	—
ముక్కలు	—

మొరి:

అమెరికన్	909-0
బద్దలు	727—27
ముక్కలు	645-45

బెల్లం—1 వ రకం

అనకాపల్లి	210-00
హిందూపురం	—
చిత్తూరు	175—00
తాడేపల్లిగూడెం	—
తుని	200-00

2వ రకం:

అనకాపల్లి	180-00
హిందూపురం	—
చిత్తూరు	145 00
తాడేపల్లిగూడెం	—
తుని	180 00

3—వ రకం:

అనకాపల్లి	165 00
హిందూపురం	—
చిత్తూరు	140 00
తాడేపల్లిగూడెం	—
తుని	160-0

పసుపు—కొమ్ములు:

నిజామాబాద్	197-00
ఈరోడ్	195—00

దుంపలు:

నిజామాబాద్	201-00
ఈరోడ్	185—00

ఎచ్చుబుర్సి—లావురకం:

విజయవాడ	—
ఏలూరు	70-00
రాజమండ్రి	65-00

ఎచ్చుబుర్సి—సన్నరకం:

విజయవాడ	90-00
ఏలూరు	75-00
రాజమండ్రి	—

నువ్వులు:

	ఎర్రవి	నల్లవి
కడప	153—30	140—00

చింతపండు:

హిందూపురం	ఒకటవ రకం	—
	రెండవ రకం	—
	మూడవ రకం	—
చిత్తూరు		105—00
మదనపల్లి	ఒకటవ రకం	—
	రెండవ రకం	—
పొగాకు	ఉత్తరాది విజయవాడ	250 00

నిమ్మకాయలు (1000కి) పెద్దవి:

విజయవాడ	30—00
ఏలూరు	30 00
తెనాలి	22—00
నెల్లూరు	—

నిమ్మకాయలు: చిన్నవి;

విజయవాడ	20 00
తెనాలి	15 00
ఏలూరు	20-00
నెల్లూరు	—

ప్రత్తి:

ఆదోని	ముంగారి	—
	పొరం	—
	లక్ష్మి	—
దూది:		
ఆదోని	పొరం	—
	లక్ష్మి	—
	సంగారి	—

ఉల్లిపాయలు:

తాడేపల్లిగూడెం	బళ్ళారి రకం	—
తాడేపల్లిగూడెం	తిరుపూర్ రకం	—
చిత్తూరు		—
హిందూపురం (బళ్ళారి నాటు)		—
కడప	బళ్ళారిరకం	18 57

జొన్నలు:

అనంతపురం	తెల్లవి	—
అనంతపురం	పచ్చవి	—

నెయ్యి:

ఒంగోలు	—
గుంటూరు	890 00

మిర్చి:

గుంటూరు	1వ రకం	175 00
	2వ రకం	150 00
కడప	తాపురకం	—

పచ్చవి:

	1 వ రకం	2వ రకం
తుని	లావురకం	190-00
	1 వ రకం	150—00
	2 వ రకం	110—00

కొబ్బరి కాయలు (1000కి)

విజయవాడ	కొత్తవి	350—00
	పాతవి	400—00
రాజమండ్రి	కొత్తవి	—
	పాతవి	—
పాలకొల్లు	కొత్తవి	350-00
	పాతవి	400 00

కొబ్బరినూనె (10 కిలో గ్రా)

ఆగ్మార్క్, 2 చేయబడిన గ్రేడ్ 1	—
అంబాజీపేట	—

మంత్రి శ్రీ సత్యనారాయణ

హైదరాబాద్, మే 13: రాష్ట్ర మద్య నిషేధ శాఖ మంత్రి శ్రీ నిగళ్ల సత్యనారాయణ 15 వ తేదీన హోర్సీ కొండల మండి మద్రాసుకు వెళ్లి అక్కడ అవుతారు. 18 వ తేదీ ఉదయానికి విమానంలో రాజధానికి తిరిగి చేరుకుంటారు.

మంత్రి శ్రీ తోట రామస్వామి

పంచాయతీరాజ శాఖ మంత్రి శ్రీ తోట రామస్వామి 17 వ తేదీన హైదరాబాదు నుండి మద్రాసుకు బయలుదేరుతారు. 18 వ తేదీ నుండి 20 వరకు మద్రాసు రాష్ట్రంలో కొచ్చి పంచాయతీరాజ సంస్థలను సందర్శిస్తారు. 21 వ తేదీ తిరువనంతపురానికి చేరుకొని అక్కడ 23వ తేదీవరకు జరిగే పంచాయతీరాజ నిబంధన కమిటి సమావేశాలలో పాల్గొంటారు. 24 ఉదయానికి రాజధానికి తిరిగివస్తారు.

—:o:—

అడ్డేపల్లి నాగగోపాలరావు కాలధర్మం

ఏలూరు, మే 14: సి. ఆర్. రెడ్డి కళాశాలలో తెలుగు శాఖాధ్యక్షులు బహుగ్రంథకర్త శ్రీ అడ్డేపల్లి నాగగోపాలరావు 12 వ తేదీ సాయంకాలం హఠాత్తుగా కన్నుమూశారు. ఆయన వయస్సు 55 సంవత్సరాలు [illegible] కన్నుమూశారు. ఆయన [illegible]

ఏడాది బాలికకు సజీవ దహనం

రాజమండ్రి సమీప గ్రామంలో అగ్నిప్రమాదం

(స్వకీయ విలేఖరి)

రాజమండ్రి, మే 13: ఇక్కడికి 16 మైళ్ళదూరంలోని రాఘవపురం గ్రామంలో నిన్నరాత్రి సంభవించిన అగ్నిప్రమాదంలో ఒక ఏడాది వయస్సుగల ఆడపిల్ల కాలిపోయి మరణించింది.

ఈ ప్రమాదంలో 72 పూరిళ్ళు, 10 పశువులపాకలు, 100 బస్తాలధాన్యం కాలిపోయాయి. ఒక ఎద్దు, రెండు దూడలు కూడా కాలిపోయాయి. రాజమండ్రి నుంచి శ్రీ రామమూర్తి అధ్యక్షతలో అగ్నిమాపక దళం యీ గ్రామానికి వెళ్లింది. రేపు యీ మంటలను ఆర్పడానికి ఆరు గంటలు పట్టింది. రు: 50 వేలు విలువగల ఆస్తి నష్టం సంభవించినట్లు అంచనా.

—:o:—

పక్కా మురుగు కాల్వల నిర్మాణం

రామచంద్రపురం పురపాలక సంఘానికి ప్రభుత్వ సూచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 13: కచ్చా డ్రయిన్‌లను దశలవారీ కార్యక్రమంలో పక్కా డ్రయిన్‌లుగా మార్చాలని రామచంద్రపురం పురపాలక సంఘానికి రాష్ట్ర ప్రభుత్వం సూచించింది.

ఈ పురపాలక సంఘ 1965—66 సంవత్సర పరిపాలనా నివేదికపై ప్రభుత్వ పరిశీలన చేస్తూ పనులుకాకుండా వున్నదన్నలను పూర్తిగా వెంటనే పనులు చేయడానికి పట్టిష్టమైన చర్యలను తీసుకోవాలని సూచించింది.

పారిశుద్ధ్య పనులపోత్సవ కార్యక్రమాన్ని అమలు చేయాలని కూడా సూచించారు.

—:o:—

మాచెర్లలో క్రిస్టియన్ ఫెస్టివల్

మాచెర్ల, మే 8: మాచర్లలో ఇటీవల డాక్టర్ టి. ఎస్. పాల్ అధ్యక్షతన జరిగిన సమావేశములో క్రైస్తవ ఫెడరేషన్ ఏర్పాటు చేశారు.

సమావేశములో పల్నాడు తాలూకా అంతా గా యిటువంటి సమావేశములు జరుపుటకును ఫెడరేషన్ విస్తరణకుమ్మ, తాత్కాలికముగా యీ ఫెడరేషన్‌కు కార్యదర్శిగా శ్రీ దర్శి మాణిక్యారావుగారిని యియమించుటకును, వెనుకబడిన జాతులవారిని న్యూనత దుచునటువంటి కొందరి అగ్రజాతులవారి నైతికిని గర్హించుటకున్నూ కంచికచర్ల, మానికొండ గ్రామములలో జరిగిన దారుణ హత్యాకాండపట్లనూ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయశాఖ మాతుల వ్యాఖ్యానములపట్లనూ, ఆంధ్రప్రదేశ్‌శాసన సభలలోని హరిజన క్రైస్తవ ప్రతినిధులు అభినందించిన మధుసూదనరావు పట్ల నిరసన తెలుపుటకు పార్లమెంటులోను, రాజ్యసభలోను ప్రభుత్వమువారిపై ఒత్తిడి తెచ్చుచున్నవారిని అభినందించుటకు ఏకగ్రీవముగా తీర్మానించారు.

హరిజనులలోపాటు క్రైస్తవులకు తగు ప్రాతినిధ్యము కలుగజేయవలసిందిగా ప్రభుత్వమును కోరుచు పై తీర్మానములు అమలు జరుపుటకు ముఖ్యమంత్రి వద్దకు రాయబారమునడుపుటకు తీర్మానించారు.

—:o:—

సభలు — సమావేశాలు

గన్నవరం నియోజకవర్గ హరిజన, హరిజన క్రైస్తవ, గిరిజన, వెనుకబడ్డజాతుల, ముస్లిం కాంగ్రెసు కార్యకర్తల సమావేశం 16వ తేదీ సాయంత్రం 2 గంటలకు గన్నవరంలోని శ్రీ వెంకటేశ్వర థియేటర్‌లో జరుగుతుంది. గన్నవరం ఉప ఎన్నిక విషయం చర్చింపబడుతుంది. ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు, ఉపఎన్నికలో పోటీచేస్తున్న కాంగ్రెసు అభ్యర్థి శ్రీ కాకాని వెంకటరత్నం ఈ సమావేశంలో పాల్గొంటారు.

రాష్ట్ర వార్తలు

రాజమండ్రిలో నలుగురికి కత్తిపోట్లు

బాలికను వెంబడించిన సందర్భంలో తగాదా

రాజమండ్రి, మే 13: ఒకటవ నెంబర్ బస్సు యజమాని, ఉద్యోగులు అయిన రోజు సత్యనారాయణ, బద్రిరాజు సత్యనారాయణ, తదితరులు సుబ్బారావులను నిన్న రాత్రి 10.30 గంటలకు పీరభద్రబాబీకు వంద్వనువని ఎవరో కత్తితో పొడిచారు. కత్తి పోట్లకు గురయిన నలుగురు జిల్లా ఆసుపత్రిలో వున్నారు.

పోలీస్ సూపరింటెండెంట్ శ్రీ కేసిగిరిరావు దీని దర్యాప్తు చేస్తున్నారు. ఇంతవరకు ఎవరిని అరెస్టు చేయలేదు. ఒక బాలికను బస్సువారు ఆమె తల్లిదండ్రులకు అప్పగించలేదనే వివాదం నందర్భంలో పదిన తగాదా ఈ సంఘటనకు దారి తీసిందని తెలుస్తున్నది.

దిగి తాలూకాలో అగ్నిప్రమాదాలు

బందరు, మే 13: దివితాలూకా పిన్నవాగపల్లిలో 4 పూరిళ్ళు, 2 గొడ్డువాములు, ఒక అంగడిలో సుమారు రు: 3000కరన్సీ, రు: 2000ల నగలు 10వ తేదీ అగ్నికి ఆహుతి అయ్యాయి.

అవనిగడ్డలో కూడా అదే రోజు ఒక యిల్లు పరశురామప్రతి అయినట్లు, యిక్కడిపైర్ ఆఫీసరువారు తెలిపింది. (స్వ.వి.)

శ్రీకాకుళం లయన్స్ క్లబ్ వితరణ

శ్రీకాకుళం, మే 9: శ్రీకాకుళం లయన్స్ క్లబ్‌వారు యిటీవల సమావేశమై సిలగంసింగి పంచాయతీ గ్రామ అగ్నిబాధితులకు దియ్యం నందించి చేయాలని నిశ్చయించారు.

బస్సు ప్రయాణికులకు షెల్టర్లు ఏర్పాటు, పారిశుద్ధ్యం మొదలయిన కార్యక్రమాలపాలను కూడా చేబూనాలని సభ్యులు కోరారు.

కూరాడలో సుబ్రహ్మణ్యేశ్వరుని కళ్యాణం

గుడివాడ, మే 7: కృష్ణాజిల్లా కూరాడ గ్రామంలో కంచి కామకోటిపీఠాధిపతులు అదేశానుసారం, శ్రీ కూరాడ రామచంద్రరావు శంకరాచార్య జన్మదినమున శ్రీ శ్రీమత్పరమ హంస పరివ్రాజకాచార్య" (1008) సీతారామయతీంద్రులవారి సమక్షంలో శ్రీ దేవసేనాపత్నీసుబ్రహ్మణ్య, కళ్యాణ మహోత్సవము మహావైభవముగా జరిపారు.

ఉత్సవములు ఇయిప్రదంగా కావాలని రాష్ట్రపతి జాకీర్‌హుసేన్ ప్రభృతులు సందేశాలు పంపారు. (స్వ. వి.)

విస్సన్నపేట సమితి ప్రాథమికోపాధ్యాయ సంఘం

నూతక్కి, మే 7: కృష్ణాజిల్లా, విస్సన్నపేట సమితి ప్రాథమికోపాధ్యాయ సంఘ కార్యవర్గ సమావేశము నాలుగు అయిదు తేదీలందు విస్సన్నపేటలో సమితి పాటశాల భవనమందు శ్రీ ఎస్. ఆదాయ అధ్యక్షతన జరిగింది. కార్యదర్శి శ్రీ యం. వేమచంద్రయ కార్యకలాపాల నివేదికను, జమా ఖర్చుల నివేదికను ప్రవేశపెట్టగా యేకగ్రీవంగా ఆమోదించారు. జిల్లా సంఘ కార్యదర్శి శ్రీ ఎస్. సీతారామాచారి పాల్గొంగించారు.

కొత్తగా యీ సమితిలో ఏర్పడిన "ఉపాధ్యాయ సహకారపరపతిసంఘ"నిర్మాణబాధ్యతలు చర్చించి ఉపాధ్యాయులలో తెలియు జెప్పుటకు గాను ఒక సబ్—కమిటీని వేయుట, సమితిలోని వివిధ సెంటర్లను బలపరచుకొనుట మున్నూ బనరలు ఫండు—భవన నిధివసూళ్ళు, వగైరా సంఘ కార్యక్రమములు అమలుపరిచుటకు సమితి సంఘ కార్యవర్గ సభ్యులని ఆయా సెంటర్లకు టేలాయించడం సమితి ఉపాధ్యాయుల సమస్యలపై బి. డి. ఒ. వద్దకు రాయబారము పెట్టాలని నిర్ణయించారు. కార్యదర్శి శ్రీ యం. వేమచంద్రయ వందన సమర్పణ చేశారు.

పౌరసౌకర్యాల ఏర్పాటుకు సిబ్బందిపై ఖర్చు తగ్గింపు

బందరుపురపాలకసంఘానికి ప్రభుత్వ సలహా

(స్వకీయ విలేఖరి)

బందరు, మే 13: ప్రజలకు పౌరసౌకర్యాలు కలుగజేసేందుకు పెద్దపు నిధులను వినియోగించే దృష్ట్యా సిబ్బందిపై ఖర్చును తగ్గించుకోవాలని కృష్ణాజిల్లా కలెక్టర్ చేసిన సూచనను పరిశీలించ వలసినదిగా బందరు పురపాలక సంఘాన్ని రాష్ట్ర ప్రభుత్వం కోరింది.

ఈ పురపాలక సంఘ 1966—67 సంవత్సర పరిపాలనా నివేదికపై రాష్ట్ర ప్రభుత్వం చేసిన సమీక్షలో పై విధంగా పేర్కొన్నారు.

66—67 లో పన్నులు, బకాయిలు రు 10,65,475 వసూలు కావలసి ఉండగా, దీనిలో రు 1,19,054 వసూలు చేయలేదు. స్వంతంగా నిమిత్తంలేని వాటి మీద రు 3,66,008 వసూలు కావలసిఉండగా, దీనిలో రు.84,890వసూలు కాలేదు. ఈ మొత్తాలు 1948—49నాటి నుంచి వసూలుకావలసి ఉంది. ఈ మొత్తాలను వర్తమాన సంవత్సరంలో వసూలు చేయడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలి, యీమొత్తాలు కాలదోషం పట్టకుండా చూడాలని పురపాలక సంఘ కార్యదర్శిని ప్రభుత్వం కోరింది.

గత జూన్ నెలాఖరుకు రు 4,70691 మొత్తానికి సంబంధించి 105 ఆడిట్ అభ్యంతరాలున్నాయనీ, వీటిని యీ సంవత్సరం పరిష్కరించేటట్లు చూడాలని కోరారు.

ఆక్రమణలను తొలగించడానికి పటిష్ఠమైన చర్యలను తీసుకోవాలని కోరారు.

ఈ పట్టణానికి సమగ్ర మురుగు నీటి పథకం లేనందున, ఇందువల్ల పట్టణం అంతా పక్కా మురుగు కాల్వల నిర్మాణాన్ని దశలవారీగా అమలు చేయాలని ప్రభుత్వం సూచించింది.

పాటశాలలలో ఎనిమిదింటికి మాత్రమే పురపాలక సంఘానికి కొత్త భవనాలు ఉన్నాయనీ, మిగిలిన 29 అద్దె భవనాలలో ఉన్నాయనీ, వీటికి ఒకటి, రెండు పాటశాలల కైనా భవనాలను కట్టాలనీ సూచించారు.

1966—67లో మొత్తం మీద పరిపాలన బాగానే ఉన్నదని ప్రభుత్వం తెలియజేసింది.

బందరులో జీవిత భీమా కార్యాలయం

చవన నిర్మాణానికి ఏర్పాట్లు

బందరు, మే 5:— ఇటీవల ఇక్కడకు విచ్చేసిన జీవితబీమా సంస్థ దక్షిణ ప్రాంతీయజోనల్ మేనేజరు శ్రీ ఆర్. ఎం. మొహంతి చీఫ్ ఇంజనీర్ శ్రీ షంషేర్‌సింగ్‌లను స్థానిక ప్రతినిధి వర్గం కలుసుకుని ఇక్కడకు పున్న జీవితబీమా సంస్థ డివిజనల్ కార్యాలయానికి భవన నిర్మాణ విషయమై ప్రస్తావించారు. భవన నిర్మాణానికి ఏర్పాట్లు జరుగుతున్నాయని, త్వరలో పని ప్రారంభిస్తారని తెలియజేశారు. శ్రీయుతులు డాక్టర్ ఎ. ఎస్. రావు తురగా వెంకటరావు, డాక్టర్ దాలిపర్తి సుబ్బారావు, పార్లమెంటు సభ్యులు శ్రీ కాశీనాథుని పూర్ణచంద్రభార్గవుడు ఈ ప్రతినిధివర్గంలో వున్నారు.

ఈ భవన నిర్మాణానికి దాదాపు 40 లక్షల రూపాయలు వెచ్చిస్తారని మూడు దశలలో నిర్మాణం పూర్తి చేయబడుతుందని తెలుస్తున్నది. (స్వ. వి.)

—:o:—

భమిడిపాటి 71 వ జయంతి

రాజమండ్రి, మే 6: "హవ్యబ్రహ్మ" శ్రీ భమిడిపాటి కామేశ్వరరావుగారి 71 వ జయంతి ఇటీవల ఆంధ్రకేసరి యువజన సమితి అధ్యర్థాన సమితి కార్యాలయంలో జరిగింది. ఈ సభకు సమితి అధ్యక్షులు ఎం. ఎస్. బాలి అధ్యక్షత వహించారు.

సర్వశ్రీ అకుమారి కృష్ణమూర్తి, కూచిమంచి కామేశ్వరరావు, మారిశెట్ట నాగేశ్వరరావు తమంచి మధుసూదనరావు, లాలోరి కృష్ణారావు లు ప్రసంగించారు. శ్రీ పి.ఆర్. కృపాసాగర్ వందనసమర్పణ చేశారు. (స్వ.వి.)

మీరు
దానిని
"వింత పానీయం"
అని పిలుస్తారు
సమీప భవిష్య

నిమ్స్
మధుర పానీయపు టాబ్లెట్

ఏజెంట్లు: రాజ్‌కోట్ ట్రేడింగ్ కం
4, బందర్ వీధి, మద్రాసు-1.

అమూల్యమైన
మంచి సీటు



హెక్టార్

విశిష్టమైన రకము...
సరసమైన ధర

హెక్టార్‌కు విశిష్టమైన సీటుకు ఉండవలసిన లక్షణాలన్నీ ఉన్నాయి. అయినా సరసమైన ధరే నిర్ణయించబడింది. అతి సున్నితమైన చర్మంతో తయారుచేయబడి దిట్టంగా మెత్తగా ఉంటుంది. చూడండి సైకిల్ తొక్కటంలో అత్యధిక సౌఖ్యాన్నిచ్చేటట్టుగా సీటు డిజైను కావింపబడినది.
మీరు సైకిల్ కొంటే హెక్టార్ వాడండి. మీ సీటును మార్చినప్పుడు హెక్టార్ వాడండి.

హెక్టార్
—దానికదేసాటిగల విశిష్టమైన సీటు.

భారతదేశంలో తయారీ
ది రైట్ స్వాడిల్స్ ఆఫ్ ఇండియా, అంబత్తూరు, మద్రాసు-53
ప్రొప్రైటర్లు:
ట్యూబ్ ఇన్వెస్ట్‌మెంట్స్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, మద్రాసు-1.

చిన్న మొత్తాల సేకరణలో అదాచేయండి

JWT-WS-3731

ఆకాశవాణి

గురువారం, మే 16

హైదరాబాద్—ఎ

(405.4 మీ)

ఉ. 5.30 వందేమాతరం 6.45 భక్తి రంజని 7.15 సంగీతశిక్షణ 7.30 గాత్రం 7.45 వాద్యగోష్ఠి 7.55 సూక్తిముక్తావళి 9.00 వాతావరణ సూచన.

మ. 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 గాత్రం 1.40 చిత్రమీమ 2.00 వాతావరణ సూచన.

సా. 5.55 స్థానిక ప్రకటనలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.25 బజారుధరలు 6.30 బాలబాల్ 7.15 పురాణ కాలక్షేపం 7.30 సినిమాసంగీతం 8.30 పరిచయపత్రం 10.00 దేశపు 10.40 వాతావరణసూచన.

హైదరాబాద్—బి

కడప (333.3 మీ)
విశాఖపట్నం 322.6 మీ)

సా. 5.55 నుండి గా 10.40 వరకు

2.00 అప్టర్‌హౌస్, రాత్రి 2.20 రాగిణిజి: తత్వా 2.50 సుగంధసంగీత్ రా. 8.40 శాస్త్రీయసంగీత్ 9.00 [illegible] 10.00 జనగణమన.

విజయవాడ

(357.1 మీ)

ఉ. 6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.45 సూక్తిముక్తావళి 7.15 సంగీత శిక్షణ 7.30 గాత్రం 8.30 ప్రసార సమాప్తి.

మ. 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 క్లాసికల్

సా. 5.55 స్థానిక ప్రకటనలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.15 గ్రామజల్సా 6.30 చిత్రతరంగిణి 7.15 పంటపొలాలు 7.45 లలిత, తాళం, సల్లాపి 8.40 గానమధుర 10.00 క్లాసికల్ 10.30 జనగణమన.

మద్రాసు—ఎ

(416.7 మీ)

ఉ. 6.00 వందేమాతరం 6.05 సుప్రభాతగీత్ 6.35 ఆధునికవాద్య సంగీతం 8.45 గీతమంజరి 10.00 గాత్రం 10.30 మధురగీతం 11.00 ప్రసార సమాప్తి.

మ. 12.00 చిత్రగానం 12.30 గాత్రం 1.30 వాద్యగోష్ఠి 1.45 చిత్రగానం

సా. 5.30 కార్మికుల కార్యక్రమము 6.05 ప్రాంతీయపాయిరిగేట్ 6.30 లలితకళ 6.45 చిత్రగానం 7.30 వ్యవసాయదారులకు 10.00 చిత్రగానం 10.30 పాటాలై 11.00 జనగణమన.

పాలకమండలి సమావేశాలు

రాజమండ్రిలో పురపాలక సంఘ సభ్యులకు సన్మానం

రాజమండ్రి, మే 6: రాజమండ్రి టౌన్ కాంగ్రెస్ కమిటీవారు ఇటీవల పురపాలక సంఘ సమావేశమందిరంలో శ్రీ జి. ఎస్. చలపతిరావు అధ్యక్షతన సమావేశమై—రాజమండ్రి నగరపాలక సంఘానికి యిటీవల అధ్యక్షులుగా ఎన్నికైన శ్రీ పాలుల వీరభద్రరావుకు, కౌన్సిలు సభ్యులందరికూ, ఆల్డర్‌మన్లకూ తేనేటివిందు చేశారు. శ్రీచలపతిరావు పురపాలకమండలి అధ్యక్షులకూ సభ్యులకూ స్వాగతం చెప్పారు. శ్రీ భండారి పరిచయ వాక్యాలు పలికారు. నగరపాలకాధ్యక్షులు శ్రీ వీరభద్రరావు ప్రభృతులు సముచితరీతిని ప్రత్యుత్తర మిచ్చారు. (స్వ.వి.)

* * *

రాజమండ్రివాణిజ్య మండలివారు, ఇటీవల హోటల్‌అప్పర్‌లో తమ అధ్యక్షులైన శ్రీ కొత్తరాంబాబు (సీతారామస్వామి) అధ్యక్షతను సభ జరిపారు. లేనిటి విందు చేశారు. కొత్తగా ఎన్నికైన నగర పాలక మండలి అధ్యక్షులు శ్రీ పాలుల వీరభద్రరావు, ఉపాధ్యక్షులు శ్రీ బాబూడి వెంకటేశ్వరరావు సభ్యులూ అల్డర్మన్లను గౌరవించారు.

వాణిజ్య మండలి కార్యదర్శులు శ్రీ శ్రీ కాకు శేషు సత్యానందం శ్రీ దారి సుబ్బారావు మండలి పెద్దలు సీటీసంపత్కుమారచాంగ్, శ్రీ అనాల వెంకటస్వారావులు ప్రసంగించారు. అధ్యక్షులు శ్రీ వీరభద్రరావు, ఉపాధ్యక్షులు శ్రీ బాబూడి వెంకటేశ్వరరావులు నగరానికి రాజమండ్రి పనులకు సమైక్యతతో కృషిచేస్తామన్నారు. (స్వ.వి.)

రాజమండ్రిలో శంకరజయంతి

రాజమండ్రి, మే 6: ఆంధ్రకేసరి యువజనసమితి కార్యాలయంలో ఆ సమితి సభ్యులు, తమ అధ్యక్షులైన శ్రీ ఎం. ఎస్. వారి అధ్యక్షతను ఇటీవల శంకర జయంతి సభ జరిపారు.

వైదిక మత పునరుద్ధరణలో అనుపమ కృషి చేసిన అద్వితీయుల జీవిత విశేషంగా—ఉపదేశములూ శ్రీ నిలుకూరి రామభద్ర శాస్త్రి, శ్రీ మిత్తంటి నరసింహమూర్తి, శ్రీ పిచ్చి సుబ్రహ్మణ్య శాస్త్రి, బుద్ధవరపు సూర్యనారాయణమూర్తి వివరించారు.

శ్రీ జె. సత్యనారాయ. స్వాగతం చెప్పారు. (స్వ. వి.)

బంగారు పతకాలు

మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు

హైదరాబాద్, మే 13: రాష్ట్ర మద్య నిషేధ శాఖ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు 15 వ తేదీన హోర్సీ కొండల మండి మద్రాసుకు వెళ్లి అక్కడ అవుతారు. 18 వ తేదీ ఉదయానికి విమానంలో రాజధానికి తిరిగి చేరుకుంటారు.

మంత్రి శ్రీ తోట రామస్వామి

పంచాయతీరాజ శాఖ మంత్రి శ్రీ తోట రామస్వామి 17 వ తేదీన హైదరాబాదు నుండి మద్రాసుకు బయలుదేరుతారు. 18 వ తేదీ నుండి 20 వరకు మద్రాసు రాష్ట్రంలో కొచ్చి పంచాయతీరాజ సంస్థలను సందర్శిస్తారు. 21 వ తేదీ తిరువంతపురానికి చేరుకొని అక్కడ 23వ తేదీవరకు జరిగే పంచాయతీరాజ నిబంధన కమిటి సమావేశాలలో పాల్గొంటారు. 24 ఉదయానికి రాజధానికి తిరిగివస్తారు.

—:o:—

అడ్డేపల్లి నాగగోపాలరావు కాలధర్మం

ఏలూరు, మే 14: సి. ఆర్. రెడ్డి కళాశాలలో తెలుగు శాఖాధ్యక్షులు బహుగ్రంథకర్త శ్రీ అడ్డేపల్లి నాగగోపాలరావు 12 వ తేదీ సాయంకాలం హఠాత్తుగా కన్నుమూశారు. ఆయన వయస్సు 55 సంవత్సరాలు [illegible] కన్నుమూశారు. ఆయన [illegible]



రష్యాలో రహస్య విప్లవ సంస్థ

ప్రస్తుతనాయకత్వాని కూలద్రోసే లక్ష్యంతో ఏర్పాటు: పెకింగ్ రేడియో వెల్లడి

హాంకాంగ్, మే 14: సోవియట్‌యూనియన్‌లో ప్రస్తుతం అధికారంలో వున్న నాయకత్వాన్ని కూలద్రోసే లక్ష్యంతో పెకింగ్ అనుకూల "రహస్య విప్లవసంస్థ" ఏర్పాటు అయినదని పెకింగ్ రేడియో నిన్న రాత్రి ప్రకటించింది.

రష్యన్ల రహస్య విప్లవ సంస్థ పని చేస్తున్నట్లు చైనా పత్రికలు, రేడియో బహిరంగముగా ప్రకటించడంరష్యా—చైనా సిద్ధాంత విభేదాలు తలయెత్తిన తర్వాత ఇదే ప్రథమం.

ఈ రహస్య సంస్థ "స్టాలిన్ గ్రూపు" అని పిలువబడుతున్నదట. రష్యన్ శ్రామిక ప్రజల అధికారాలను శాంతియుతంగా హస్తగతం చేసుకున్న అప్రతిష్ఠ పాలైన రివిజనిస్టు నాయకత్వాన్ని గద్దె దింపడానికి రష్యాలో చైనా పద్ధతి సాంస్కృతిక విప్లవాన్ని తీసుకు రావడానికి ఈ రహస్య సంస్థ పనిచేస్తుందట.

ఈ "స్టాలిన్ వర్గం" ఇటీవల, దేశంలో పెట్టుబడి దారి విధానాన్ని పునరుద్ధరించే వేరాలు చేస్తున్న ప్రస్తుత నాయకత్వాన్ని ఖండిస్తూ సుదీర్ఘమైన వ్యాసం విడుదల చేసిందని పెకింగ్ రేడియో వెల్లడించింది.

చైనాతో కొనసాగుతున్న సాంస్కృతిక విప్లవాన్ని దుయ్యబడుతూ రష్యా అధికార వర్తకులు చేస్తున్న ప్రచారాన్ని ఈ వ్యాసం గట్టిగా ప్రతిఘటించింది. చైనా వ్యతిరేక ప్రచారంలో రష్యన్ అధికార పత్రికలుచివరకు పశ్చిమదేశాల వార్తాసంస్థలను కూడా వినియోగించుకొనడానికి వెనుదీయడం లేదని ఈ వ్యాసం విమర్శించింది.

ప్రస్తుత సోవియట్ నాయకత్వం రష్యన్ కార్మిక, రైతు ప్రజల దేహాలపై పుట్టకురుపు లాంటిదని ఈకురుపును సాంస్కృతిక విప్లవం ద్వారానే నిర్మూలించాలని 'స్టాలిన్‌వర్గం' ప్రకటించిన వ్యాసంలో పేర్కొనబడింది.

—:o:—

తైపేలో అగ్నిప్రమాదం: 14 మంది దుర్మరణం

తైపే, మే 14: తైవాన్ రాజధాని తైపేలో నిన్న మూడు అంతస్తుల భవనానికి అగ్నిప్రమాదం సంభవించగా తొమ్మిది మంది పిల్లలతో సహా మొత్తం 14 మంది మరణించారు.

పారిస్ చర్చలపట్ల జాన్సన్ సంతృప్తి

నైట్ హౌస్ ప్రతినిధి ప్రకటన

ఆస్టిన్, టెక్సాస్, మే 14: పారిస్‌లో ప్రారంభమైన నియత్నాం ప్రాథమిక సంభాషణలను గురించి అమెరికా అధ్యక్షుడు జాన్సన్ ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నారు. పారిస్ వెళ్ళిన అమెరికా ప్రతినిధి వర్గంనుంచి వివరమైన సమాచారం అందజేయబడుతున్నది.

నిన్న జరిగిన ప్రాథమిక సంభాషణలను గురించి జాన్సన్ ఎట్టి వ్యాఖ్యానం చేయలేదని నైట్‌హౌస్ పత్రికా కార్యదర్శి జార్జి క్రిస్టియన్ నిన్న పత్రికలవారితో చెప్పారు.

నిన్నటి సమావేశం విఫలం కాలేదని జాన్సన్ సంతృప్తిపడినట్లు జార్జి క్రిస్టియన్ సూచనగా పేర్కొన్నారు.

జాన్సన్ నేడిక్కడ నుంచి వాషింగ్టన్ తిరిగి వెడతారు.

—:o:—

మండలి సభ్యత్వానికి నేపాల్ అభ్యర్థిత్వం

ఆసియా దేశాల సమ్మతి

న్యూయార్క్, మే 14: భద్రతా సంఘం సభ్యత్వానికై నేపాల్ అభ్యర్థిత్వాన్ని సమితిలో ఆసియాదేశాలవర్గం లాంచనంగా ఆమోదించినదని నిన్న ఇక్కడ తెలియవచ్చింది.

మండలిలో ఆసియాకు కేటాయించిన స్థానాలలో భారత్ సభ్యత్వం ఈ యేడాది చివరకు ముగుస్తుంది. భారత్ స్థానంలో ఖాళీ ఏర్పడుతుంది. ఈ ఖాళీలో మరొక ఆసియా దేశానికి స్థానం ఇవ్వవలసివున్నది. ఈ స్థానానికై నేపాల్ అభ్యర్థిత్వం ప్రతిపాదించబడింది.

నేపాల్ అభ్యర్థిత్వాన్ని బలపరచవలసిందిగా ఆసియావర్గం ఇతర వర్గాలను కోరగలదని తెలుస్తున్నది.

భగత్ సింగ్ స్మారక ఫుట్ బాల్ టోర్నమెంటు

విజయవాడ, మే 14: మొన్నటిరోజు సాయంత్రం యిక్కడ గాంధిమునిసిపల్ హైస్కూలు ఆవరణలో శ్రీ భగత్‌సింగ్ సేవాదళం ఆధ్వర్యాన జరుగుతున్న భగత్ సింగ్ స్మారక ఫుట్‌బాల్ పోటీలలో విశాఖపట్నం టీము యంగ్‌మహమ్మడన్ స్పోర్టింగ్‌కు బిట్రగుంట జాలీ ఫ్రెండ్స్ టీముకు జరిగిన పోటీ వేలాది క్రీడాభిమానులను ఆకర్షించింది. అనేక సంవత్సరాల తరువాత విజయవాడలో యింత భారీ ఎత్తున యీ పోటీలు జరుగుతుండటంలో ఫుట్‌బాల్ ఆట అభిమానుల ఉత్సాహం అతిశయించింది. ఈ ఆట చూడటానికి విజయవాడ రేడియో స్టేషన్ డైరెక్టరు శ్రీ అషాద్‌హుస్సేన్ ప్రత్యేకంగా ఆహ్వానింపబడ్డారు. వారికి సేవాదళ అధ్యక్షులు శ్రీ నూకల రామారావు పుష్పమాలలు సమర్పించి సత్కరించారు.

ఈ పోటీ మొదటినుండీ కూడా చాలా ఉత్సాహంతో జరిగి అభిమానులకు ఉత్తేజం కలిగించింది. మొదట బిట్రగుంటవారు ఒక గోలు సాధించి తమ ఆధిక్యత ప్రకటించుకున్నారు. అయితే వెంటనే విశాఖపట్టణం దళం కొన్ని నిమిషాలలోనే ఆ ఆధిక్యతను సమ్ము చేసి ఒక గోలు కొట్టి తమ సమానతను ప్రదర్శించుకున్నారు. ఆట మొదట భాగం యీ సమానస్థాయిలో సమాప్తమయింది. రెండవభాగం ప్రారంభమయేసరికి ప్రేక్షకులలో ఉద్రేకం కలిగింది. ఎవరు గెలుస్తారా అనే తహతహ ప్రారంభమయింది. ఇలా చూస్తుండగానే విశాఖపట్టణంవారు ఒక గోలు కొట్టారు. బిట్రగుంటవారు ఆ గోలు తీరుద్దామని ఎంతో ప్రయత్నం చేశారు. కాని సమయం అయిపోయింది. గోలు తీర్చలేక పోయారు. విశాఖపట్టణంవారు నెగ్గారు. గెలిచినట్లు ప్రకటించబడింది.

ఆట మొదటి రవుండులో విజయవాడవారికి, గూడూరువారికి ఎగ్జిబిషన్ పోటీ జరిగింది. విజయవాడవారు 2 గోల్సు చేసి నెగ్గారు.

బడ్జెటుసమావేశాల్లో ప్రతిపక్షాల కుస్తీ

1968–69 బడ్జెటు

న్యూఢిల్లీ, మే 14: బడ్జెటు ప్రతిపాదనలు చర్చించటానికై మూడు నెలలపాటు సమావేశమైన పార్లమెంటులో కచ్ సమస్య, కచ్ఛ తీపు, నర్మోక్డన్ దీవుల సమస్యలకు అధిక ప్రాధాన్యతి లభించి, బడ్జెటు ప్రతిపాదనలు మరుగున పడిపోవటం ఒక విశేషం.

కచ్ సమస్యపై జనసంఘం, ఎస్.ఎస్.పి.ల తీవ్ర విమర్శలను ఎదుర్కొంటూ ఆత్మరక్షణ గావించుకొనటానికై ప్రభుత్వం కనరతు చేయవలసినంత పని అయినది కచ్ సమస్యపై సభవారిని తప్పు పట్టించినందుకు ప్రధాని, ఉపప్రధాని, దేశీయాంగమంత్రిపై జనసంఘం నాయకుడు ప్రతిపాదించిన సభా వాక్కులం తీర్మానంపై సభాపతి తాము రూలింగ్‌ను వచ్చే సమావేశం వరకు వాయిదా వేసేటట్లు చేయటంలో గూడ ప్రతిపక్షాలు కృతకృత్యులైనారు.

కచ్ ట్రిబ్యునల్ తీర్పు వివరాలపై పూర్తి పరిశీలన జరుగక మునుపే ఆ సమస్యపై ప్రభుత్వం పట్ల విశ్వాసం లేదంటూ లోక్‌సభలో జనసంఘం అవిశ్వాస తీర్మానం ప్రతిపాదించింది.

అవిశ్వాస తీర్మానం విషయంలో ప్రభుత్వం యిరుకున పడినట్లు కనిపించినప్పటికీ, ప్రతిపక్షాలలో గూడ సమైక్యత లేని విషయం ధృవపడింది. అవిశ్వాస తీర్మానాన్ని ఎ.ఎస్.పి., పి.ఎస్.పి., కొంతమంది ఇండిపెండెంట్లు సమర్థించగా, మితవాద, అతివాద కమ్యూనిస్టు పార్టీలు వ్యతిరేకించాయి. స్వతంత్ర పార్టీకి ప్రభుత్వంపై కొంత సానుభూతి వున్నప్పటికీ, గుజరాత్ సభ్యులకు వోటింగ్‌లో స్వేచ్ఛను ఇచ్చింది.

అవిశ్వాస తీర్మానం వోడిపోవటం ఖాయమే నని అందరకు తెలుసు. అవిశ్వాస తీర్మానంపై ప్రసంగిస్తూ కచ్ ట్రిబ్యునల్ తీర్పును ప్రభుత్వం ఆమోదించగలదనే విధాన నిర్ణయ ప్రకటనను ప్ర ని చేశారు.

కచ్ఛతీవు నర్మోక్డన్ సమస్యలపై రాద్ధాంతం

కచ్ సమస్యపై పార్లమెంటులో ఉద్రేకం యింకా చల్లారక మునుపే కచ్ఛతీవుపై సింహళం, నర్మోక్డన్ దీవులపై బర్మా దేశాలు తమ ఆధిపత్యాన్ని కోరుతున్నట్లు లోక్‌సభలో పి.ఎస్.పి. సభ్యుడు శ్రీ హేమబారువా ఒక ప్రకటనచేసినసభవారినిధిగ్రంథులనుచేశారు. అగ్గికి ఆజ్యం పోసినట్లుగా కచ్ఛతీవుపై సింహళ నుకుక సైమానిక దళాలు గస్తీ తిరుగుతున్నాయనీ, ఆ దీవి సింహళం సైనిక ఆధిపత్యంలో వున్నదనీ ప్రొఫెసర్ జి. జి. స్వెల్ అన్నారు.

లోక్‌సభలో ఏర్పడిన గందరగోళం వలన ప్రతిపక్షాలదే పైచేయిగా ఒక దశలో అనిపించింది. ప్రతిపక్షాలకు సమాధానం చెప్పటం ఎంత కష్టమో విదేశాంగ సహాయమంత్రి శ్రీ భగత్‌కు బాగా అనుభవంలోకి వచ్చింది.

ప్రతిపక్షాల తాకిడికి తట్టుకుని, భారత్—సింహళం, భారత్—బర్మా సంబంధాలపై వారికి గల అపోహలను ప్రభుత్వం తొలగించ గలిగింది. నర్మాడం దీవులపై బర్మా ఎన్నడూ ఆధిపత్యాన్ని కోరలేదనీ, కచ్ఛతీవు దీవుల్లో భారత నౌకా దళం కూడా గస్తీ తిరుగుతున్నదని ప్రభుత్వం స్పష్టం చేయటంతో ప్రతిపక్షాలు వెనుకకు తగ్గక తప్పలేదు.

భారత భూభాగాలకు సంబంధించిన వివాదం యింతటితో ముగియలేదు. కచ్ భూభాగం విషయమై ఢిల్లీ హైకోర్టులో విదేశాంగశాఖాధాలు చేసిన అఫిడవిట్‌కు ప్రధాని తదితర నాయకులు చేసిన ప్రకటనలకు వ్యత్యాసం వున్నదని లోక్‌సభలో ప్రతిపక్షాలకు నాయకత్వం వహించి శ్రీ నుయిలియే దుమారం లేవదీశారు.

ఈ అంశం న్యాయ స్థానంలో వున్న విషయమని సభాపతి తీర్పునిచ్చారు.ఇంకా ఈఅంశం చల్లారిపోకమునుపే పంజాబు రాష్ట్ర ద్రవ్య వినియోగం బిల్లులు చెల్లవంటూ హైకోర్టు యిచ్చిన తీర్పుతో పార్లమెంటులో సంచలనం కలిగింది

బడ్జెటు సమావేశాలలో పార్లమెంటులో, ప్రతిపక్షాలలో సమైక్యతగాని, ఏకీభావంగాని లేదన్న విషయం తేటతెల్లమైనది. పార్లమెంటు సంయుక్త సమావేశంలో రాష్ట్రపతి సంబోధిస్తుండగా ప్రతిపక్షాలలో కమ్యూనిస్టులు మాత్రమే వాకౌట్ చేయటంలో యీ అనైక్యత బయట పడింది. కమ్యూనిస్టుల వాకౌటును జనసంఘం, తదితర పార్టీలు గూడా విరసించాయి.

ప్రతిపక్షాలలో అనైక్యత

బెంగాల్, బిహార్, ఉత్తరప్రదేశ్, పంజాబ్ లపై పార్లమెంటులో జరిగిన చర్చ పటాటంగా ప్రతిపక్షాలవారుగల పోరాటాలు పెరిగినవే గాని తరుగలేదు. ఉత్తరప్రదేశ్‌లో రాష్ట్రపతిపాలన విధించబడినప్పుడు జనసంఘం, సోషలిస్టు పార్టీలతో కమ్యూనిస్టులు చేతులు కలుపగా, స్వతంత్రపార్టీ అనాకేదీ పట్టనట్టు పూరుకొన్నది.

బడ్జెట్ ప్రతిపాదన సమావేశంలో కమ్యూనిస్టులు గందరగోళం లేవదీసి లోక్‌సభ నుంచి వాకౌట్ జరిపినప్పుడు మిగిలిన ప్రతిపక్షాలు వారితో చేరలేదు.

ఆర్థిక సమస్యలపై ఈ సారి పార్లమెంటు సమావేశంలో ప్రభుత్వం ఎట్టి చిక్కులను ఎదుర్కొనలేదు. పంటలు బాగా పండటం, ధరలు తగ్గుముఖం పట్టటం, ఉక్కు, వస్త్రాలు, రైల్వే వ్యాగన్లకై రిష్యా భారీ ఆర్డర్లు యివ్వటం, యివ్వనీ ప్రభుత్వాన్ని హాయిగా పూపరి పీల్చుకొనేటట్లు చేశాయి.

అస్సాం విభజన

కొండ జిల్లాలకు స్వతంత్ర ప్రతిపత్తి

న్యూఢిల్లీ, మే 14: అస్సాంరాష్ట్రంలోని కాసీ, జయంతియా, గారోకొండ జిల్లాలతో ప్రస్తుత రాష్ట్ర వ్యవస్థలోనే స్వతంత్ర ప్రతిపత్తిగల రాష్ట్రం ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు, తెలుస్తున్నది. ఈ నిర్ణయాన్ని అధికార రీత్యా వచ్చేవారం ప్రకటిస్తారు.

ఈ లోగా ఈ పథకాన్ని గురించి అస్సాం ప్రభుత్వం అభిప్రాయాలు తెలుసుకొనే ప్రయత్నం జరుగుతూవుంది. అస్సాం ముఖ్యమంత్రి శ్రీ చాలిహా నేడు ప్రధానిని కలుసుకున్నప్పుడు ఈ నిర్ణయం సంగతి తెలియజేశారు.

ఈ పథకంలో రెండు లోపాలు కలవని శ్రీ చాలిహా భావిస్తున్నారు. కొండజిల్లాలకు ఉపరాష్ట్రపతిపత్తిని ఇవ్వడాన్ని ఆయన వ్యతిరేకిస్తున్నారు. సివిల్ పోలీసు శాఖల విభజన, సాయుధ పోలీసు దళాలను, నేర పరిశోధక శాఖను గవర్నర్ విచక్షణతో వినియోగించే ఏర్పాటును కూడా ముఖ్యమంత్రి అంగీకరించడంలేదు. అస్సాం కొండజాతుల నాయకులు మంత్రివర్గంలోవుండగలరు కనుక, రాష్ట్ర మంత్రి వర్గం సలహా పొందకుండా శాంతిభద్రతలకు సంబంధించిన విచక్షణాధికారాలను గవర్నర్ వినియోగించడానికి వీలుపడదు కనుక శాంతి—భద్రతల బాధ్యతలను విభజించడం తగదని శ్రీ చాలిహా వాదిస్తున్నారు.

మిహిర్, ఉత్తరసచార్‌అనే రెండు కొండ జిల్లాల శాసన సభ్యులు అస్సాంలో వుండాలా లేక కొండజిల్లాల ఉపరాష్ట్రంలో వుండాలా అనేది మామూలు మెజారిటీ నిర్ణయ పద్ధతిని తెల్పుకోవాలన్న ప్రతిపాదనను కూడా ముఖ్యమంత్రి నిరాకరిస్తున్నారు. నాల్గింట మూడు వంతులు మెజారిటీ నిర్ణయ పద్ధతిని కోరుతున్నారు.

ఏమైనప్పటికీఅస్సాంరాష్ట్రపునర్వ్యవస్థీకరణాన్ని గురించి మే 19 లోగా తుది నిర్ణయాలు జరిగిపోవాలని కేంద్రం పట్టుదల చూపుతున్నదని తెలుస్తున్నది.

కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డులో కూడా యీ పథకంపై విభిన్నాభిప్రాయాలు కలవని అంటున్నారు. శ్రీయుతులు మొరార్జీ, కామరాజ, నిజలింగప్ప ఈ పథకంపట్ల అంతగా ఉత్సాహంచూపడంలేదట. 17వ తేదీన పార్లమెంటరీబోర్డు సమావేశమైనప్పుడు ఇది చర్చకు రావచ్చునని అంటున్నారు.

బీహారు నాయకుని విజ్ఞప్తి

రాంచి, మే 14— స్వప్రయోజన పరుల స్వార్థానికి గురి అవుతున్న కొండజాతి ప్రజల మేలుకొరకై ప్రత్యేక జార్ఖండ్ రాష్ట్రం ఏర్పాటుచేయాలని మాజీ కాంగ్రెసు మంత్రి శ్రీ నికీల్ కుమార్ బాగే నిన్న ఇక్కడ ఒక ప్రకటనలో కోరారు.

కప్పించి కృషి చేయడం ఒక్కటే అభివృద్ధి సాధనకు మార్గం

అన్నాదురై స్పష్టీకరణ: రాజకీయ విధానాలతో నిమిత్తం లేదని వివరణ

మద్రాసు, మే 13: సంపన్న దేశాలలోని ప్రజలు శ్రమతో కష్టించి పనిచేయడం వల్లనే ఆ దేశాల అభివృద్ధి చెందాయనీ, భారత దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా చేయడానికి భారతీయులు కష్టించి పని చేయడం ప్రారంభించాలనీ మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ అన్నాదురై నేడిక్కడ చెప్పారు.

శ్రీ అన్నాదురై విదేశాలలో పర్యటించి నిన్న రాత్రి ఇక్కడికి తిరిగి వచ్చారు. ఆయన నేడిక్కడ ఒక బహిరంగసభలో మాట్లాడుతూ ఒకదేశ భౌతికాభివృద్ధికి ఆ దేశం అనుసరించే రాజకీయ విధానంతో నిమిత్తం లేదనీ, ఆ దేశంలోని ప్రజల కృషియే ఇందుకు కారణమనీ అన్నారు. పెట్టుబడిదారీ విధానాన్ని అవలంబించిన అమెరికా, జకటవనెంబరు కమ్యూనిస్టు దేశమైన సోవియట్ యూనియన్, రెండూ కూడా సంపన్న దేశాలు అయ్యాయనీ, కాని పెట్టుబడిదారీ విధానంలోను, కమ్యూనిజంలోను గల మంచిని తీసుకున్న భారతదేశం మాత్రం అనుకున్నట్లుగా అభివృద్ధి చెందలేదని అన్నారు.

శ్రీ అన్నాదురై తిరిగి వచ్చిన సందర్భంగా యీ సభను ఏర్పాటుచేశారు.

తాము జపాన్‌లో చూసిన విషయాలకు ఎంతో దిగ్భ్రమ చెందామని శ్రీ అన్నాదురై అన్నారు. ఎంతో పరిశ్రమ చేసే జపానీయులు భారతీయులకు మార్గదర్శకు లన్నారు.

శ్రీ అన్నాదురై సాధారణంగా ఒక గంటకు పైగా మాట్లాడుతారు. కాని నేడు అరగంట సేపు మాత్రం మాట్లాడారు. ఆయన తరచు దగ్గారు.

మద్రాసు పట్టణంలోను, పరిసరాలలోను గల అనేక సంస్థలు శ్రీ అన్నాదురైకు పూలమాలలు వేశారు. "అన్నాదురై వర్ధిల్లాలి" అంటూ వేలాది ప్రజలు, పార్టీ కార్యకర్తలు నినాదాలు చేశారు.

ఈ బహిరంగసభకు ముందు శ్రీ అన్నాదురైను పట్టణంలోని మువ్వంటి రోడ్డు, మున్నగు ప్రధాన వీధులలో పూరేగించారు. వేలాదిప్రజలు ఈ పూరేగింపులో పాల్గొన్నారు.

ఎంపి లో మధ్యంతర ఎన్నికలు ఉండవు

ముఖ్యమంత్రి సింగ్ అభిప్రాయం

భోపాల్, మే 13: మధ్యప్రదేశ్‌లో మధ్యంతర ఎన్నికలు జరిగే అవకాశం లేదని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ గోవిందనారాయణ్‌సింగ్ భావిస్తున్నారు.

అయిదు రోజుల పర్యటన అనంతరం యిక్కడకు తిరిగి వచ్చిన శ్రీ సింగ్ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, ప్రస్తుతం సంయుక్త విధాయక్‌దల్ "పటిష్ఠం"గానే వున్నదనీ, ఏదో ఒక పార్టీ ఒత్తిడి తెస్తేతప్ప మధ్యంతర ఎన్నికలు జరుగవనీ ఆయన అన్నారు.

విధాయక్‌దల్ సమన్వయ సంఘం మే 20న యిక్కడ సమావేశం కానున్నదనీ దళంలోని వివిధ పక్షాల మధ్య మరింత అవగాహన సాధించే సూత్రంతో సహా సెక్కు విషయాలపై చర్చ జరుగగలదనీ ఆయన తెలిపారు.

ఎక్కువ నీటితో ఎక్కువ ఆహారము

VOLTAS

ఉత్పత్తిచేయుటకు

Listen LAKSHMIRATAN

లిస్టర్-లక్ష్మీరతన్

డీజిల్ ఇంజన్లతో పనిచేసే సెంట్రిఫ్యూగల్ పంప్‌సెట్లు



దృఢమైన నిర్మాణము. ఎడతెగక కలిపమైన ఉపయోగమునకు ఉత్తమమైనవి

ఆంధ్రప్రదేశ్‌లో తక్కువ అప్పుక్రింద అభ్యసువుతుంది

ఇంజను: నడపడానికి సులభమైనది. మూయబడిన క్రేంక్‌కేస్ మరియు ఫోర్స్డ్ ఫీడ్ లూబ్రికేషన్. క్రూడ్ ఆయిల్‌తో పనిచేస్తోంది. రెండు కండక్టివ్ చేంబర్లు వున్నాయి కనుక చలికాలములో కూడ మలభరముగా స్టార్టు అవుతోంది.

పంప్: మేలు రకపు ఇనుములో హైడ్రాలిక్ మరియు మెకానికల్ తత్వములకు అనుసారంగా నిర్మింపబడినది.

రకములు: 6, 8, మరియు 12 హెచ్.పి. సైజులలో క్రింది మోడల్‌లు వున్నాయి: ట్రాలీ మీద అమర్చబడినది. బేస్ మీద అమర్చబడినది. ఇంజను మరియు పంప్, కాంక్రీట్ నేల మీద అమర్చబడి బెల్ట్‌తో తిరిగే మోడల్.

సామర్థ్యము: నిముషానికి 541.3 నుండి 2787 లీటర్ల వరకు.

పంప్ చేయగల ఎత్తు: 6 నుండి 20 మీటర్ల వరకు.

నీటికి వర్కీస్ మరియు నీటి లాగములను యిచ్చుటకు వాల్టాస్ వారికి చేతమంతటా ఏర్పాట్లుకలవు.

తయారుచేయువారు

ఇంగ్లండులోని ఆర్. ఎ. లిస్టర్ & కంపెనీ లిమిటెడ్ యొక్క లైసెన్సు క్రింద:

లిస్టర్-లక్ష్మీరతన్ ఇంజనీరింగ్ వర్క్స్ లిమిటెడ్, పరీదబాదు

డిస్ట్రిబ్యూటర్లు: వాల్టాస్ లిమిటెడ్

VT-4677

87/, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్.

అనుమతి పొందిన డీలర్లు:- ఆటోడీజిల్ ఇంజన్లు, తాడేపల్లిగూడెం. * ఆర్. అమృతరాజు&కంపెనీ, కొవ్వూరు * బాబుఖాన్దుర కమ్యూనిటీ సెంట్రల్, రాజంపేట * సర్కార్ లక్ష్మీమిల్స్ స్టోర్స్, కాన్వెంట్ సిడి, సికింద్రాబాద్ * చౌదరి బ్రదర్సు, రామచంద్రపురం * శ్రీధర్ ఇంజనీరింగ్ కంపెనీ, సెయింట్‌రోడ్డు, కాకినాడ * కేశవ ఆటో ఏజన్సీస్, ట్రంక్‌రోడ్డు, కాకినాడ * శ్రీ కుమార పురినాథ్ ఇంజనీరింగ్ కంపెనీ, సికింద్రాబాద్—3, కర్నూలు, విజయవాడ—1, నిడదవోలు, రాజమండ్రి * శ్రీ పర్లకార్నున ఇంజనీరింగ్ కంపెనీ, సుబేదార్‌పేట రోడ్డు, నెల్లూరు * లక్ష్మీ ఇంజనీరింగ్ కంపెనీ, కాకినాడ * శివ ఇంజనీరింగ్‌కంపెనీ, స్టేషన్ రోడ్డు, గుంటూరు * సిదదస్ ఏజన్సీస్, ఏలూరు, కాకినాడ, పరంగల్, పరిటాల రాజమండ్రి * ఎ. శ్రీనివాసులు, ఎ. రామకృష్ణ ఖమ్మం. * సుందరరావులు&కంపెనీ, గాంధీరోడ్, నెల్లూరు * లక్ష్మీఎలక్ట్రికల్స్, పెనుకొండ, అనంతపూర్‌జిల్లా * శ్రీ భద్రయ్యార్జునేశ్వరులు, గాంధీబజారు,అనంతపూర్ *గుడ్‌విల్ ట్రేడర్సు 2/126, అనెక్సు రోడ్, నుజివీడు, కృష్ణాజిల్లా.

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Radhakrishna at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor: S. Sambhu Prasad. Phone Vijayawada 5667, 5226.

కప్పించి కృషి చేయడం ఒక్కటే అభివృద్ధి సాధనకు మార్గం

అన్నాదురై స్పష్టీకరణ: రాజకీయ విధానాలతో నిమిత్తం లేదని వివరణ

మద్రాసు, మే 13: సంపన్న దేశాలలోని ప్రజలు శ్రమతో కష్టించి పనిచేయడం వల్లనే ఆ దేశాల అభివృద్ధి చెందాయనీ, భారత దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా చేయడానికి భారతీయులు కష్టించి పని చేయడం ప్రారంభించాలనీ మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ అన్నాదురై నేడిక్కడ చెప్పారు.

శ్రీ అన్నాదురై విదేశాలలో పర్యటించి నిన్న రాత్రి ఇక్కడికి తిరిగి వచ్చారు. ఆయన నేడిక్కడ ఒక బహిరంగసభలో మాట్లాడుతూ ఒకదేశ భౌతికాభివృద్ధికి ఆ దేశం అనుసరించే రాజకీయ విధానంతో నిమిత్తం లేదనీ, ఆ దేశంలోని ప్రజల కృషియే ఇందుకు కారణమనీ అన్నారు. పెట్టుబడిదారీ విధానాన్ని అవలంబించిన అమెరికా, జకటవనెంబరు కమ్యూనిస్టు దేశమైన సోవియట్ యూనియన్, రెండూ కూడా సంపన్న దేశాలు అయ్యాయనీ, కాని పెట్టుబడిదారీ విధానంలోను, కమ్యూనిజంలోను గల మంచిని తీసుకున్న భారతదేశం మాత్రం అనుకున్నట్లుగా అభివృద్ధి చెందలేదని అన్నారు.

శ్రీ అన్నాదురై తిరిగి వచ్చిన సందర్భంగా యీ సభను ఏర్పాటుచేశారు.

తాము జపాన్‌లో చూసిన విషయాలకు ఎంతో దిగ్భ్రమ చెందామని శ్రీ అన్నాదురై అన్నారు. ఎంతో పరిశ్రమ చేసే జపానీయులు భారతీయులకు మార్గదర్శకు లన్నారు.

శ్రీ అన్నాదురై సాధారణంగా ఒక గంటకు పైగా మాట్లాడుతారు. కాని నేడు అరగంట సేపు మాత్రం మాట్లాడారు. ఆయన తరచు దగ్గారు.

మద్రాసు పట్టణంలోను, పరిసరాలలోను గల అనేక సంస్థలు శ్రీ అన్నాదురైకు పూలమాలలు వేశారు. "అన్నాదురై వర్ధిల్లాలి" అంటూ వేలాది ప్రజలు, పార్టీ కార్యకర్తలు నినాదాలు చేశారు.

ఈ బహిరంగసభకు ముందు శ్రీ అన్నాదురైను పట్టణంలోని మువ్వంటి రోడ్డు, మున్నగు ప్రధాన వీధులలో పూరేగించారు. వేలాదిప్రజలు ఈ పూరేగింపులో పాల్గొన్నారు.

భారత్ రాజకీయ స్థితిపై అమెరికా ఆందోళన

అన్నాదురై వివరణ

మద్రాసు, మే 13: భారత్‌లో రాజకీయ సుస్థిరత, ప్రజాస్వామ్య పరిరక్షణపై అమెరికాలో భయాందోళనలు లేవని మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ అన్నాదురై నేడు విలేకరుల సమావేశంలో ప్రసంగిస్తూ పేర్కొన్నారు.

అమెరికాలో కెనడీ యిట్టి భయభ్రాంతులను తొలగించటానికి తాము గట్టిగా కృషి చేస్తున్నట్లు కూడా శ్రీ అన్నాదురై అన్నారు.

అమెరికా, ఫ్రాన్స్, రోమ్, జపాన్, సింగాపూర్, హాంగ్‌కాంగ్‌లలో నెల రోజులు పర్యటించి నిన్ననే నగరానికి తిరిగి వచ్చిన శ్రీ అన్నాదురై తమ పర్యటనలో పరిశీలించినవి గూర్చి విలేకరులకు వెల్లడించారు.

భాషాసమస్యపై అటూ పార్లమెంటులో చేసిన భావాలను ఆయన పునరుద్ఘాటించారు. ప్రతి దేశ్రీయన్ను దృష్ట్యా అధికారిక భాషగా ఆంగ్లాన్ని కొనసాగించడం అవసరమని అభిప్రాయం వ్యక్తపరచారు.

ఎంపి లో మధ్యంతర ఎన్నికలు ఉండవు

ముఖ్యమంత్రి సింగ్ అభిప్రాయం

భోపాల్, మే 13: మధ్యప్రదేశ్‌లో మధ్యంతర ఎన్నికలు జరిగే అవకాశం లేదని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ గోవిందనారాయణ్‌సింగ్ భావిస్తున్నారు.

అయిదు రోజుల పర్యటన అనంతరం యిక్కడకు తిరిగి వచ్చిన శ్రీ సింగ్ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, ప్రస్తుతం సంయుక్త విధాయక్‌దల్ "పటిష్ఠం"గానే వున్నదనీ, ఏదో ఒక పార్టీ ఒత్తిడి తెస్తేతప్ప మధ్యంతర ఎన్నికలు జరుగవనీ ఆయన అన్నారు.

విధాయక్‌దల్ సమన్వయ సంఘం మే 20న యిక్కడ సమావేశం కానున్నదనీ దళంలోని వివిధ పక్షాల మధ్య మరింత అవగాహన సాధించే సూత్రంతో సహా సెక్కు విషయాలపై చర్చ జరుగగలదనీ ఆయన తెలిపారు.

మద్యనిషేధానికై సత్యాగ్రహం

— మొరార్జీ సమర్థన

న్యూఢిల్లీ, మే 14: దేశంలో మద్యపాననిషేధానికై సత్యాగ్రహాన్ని ప్రారంభించాలన్న ప్రతిపాదనతో తాను పూర్తిగా ఏకీభవిస్తున్నానని, వాస్తవానికి సత్యాగ్రహం జరుపడం అవసరమేనని ఉపప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్ వక్కాణించారు.

మద్యనిషేధం సమస్యపై ఇక్కడ జరిగిన పార్లమెంటు సభ్యులగోష్ఠి సమావేశమైన సందర్భంలో శ్రీ మొరార్జీ ప్రసంగిస్తూ పై విధంగా పేర్కొన్నారు.

మద్యనిషేధానికై సత్యాగ్రహం జరుపడం సమర్థనీయమేనా అనే విషయంపై ఇద్దరు నిపుణులు ఉద్యమం ఉద్రేకం ఆధారపడి వుంటుందని ఉద్యమంలో ఎన్ని కష్టనష్టాలకైనా సిద్ధమని ఆయన పేర్కొన్నారు.

అమెరికా సర్వతో అభివృద్ధి చెందినదానికి కారణం వారి వ్యవసాయాభివృద్ధి యేనని శ్రీ అన్నాదురై అన్నారు.

ఎన్నో ఏడేళ్ళుగా భారతదేశంలో మద్యనిషేధాన్ని పూర్తిగా అమలు పరచడం అసాధ్యమని మద్యం నిషేధించేవారి సంఖ్య అమితంగా పెరిగిపోగలదని ఉపప్రధాని హెచ్చరించారు.

స్వాతంత్ర్యానికి ముందు మద్యం దుకాణాలముందు సత్యాగ్రహంచేసినవారే ఇప్పుడు వివిధ రాష్ట్రాలలో ప్రభుత్వాధికారులుగా వుంటూ మద్యనిషేధాన్ని వ్యతిరేకించడం దురదృష్టకరమని అధునా అన్నారు.

మద్యనిషేధంవల్ల రెవిన్యూ అదాయం తగ్గిపోతుందని, దొంగసారా విక్రయం పెరుగుతుందని చెప్పేవాదన పనలేనిదిగా తాను భావిస్తున్నానని ఆయన అన్నారు.


కాన్సెప్ట్స్
చక్కని వాతావరణాన్ని కలిగిస్తుంది
....నవ్వ చేయకపోతే లేదా విక్రమించకపోతే
ప్రతి కాన్సెప్ట్స్ ప్యాన్ కూడా ఎంతమాత్రం వ్యర్థం లేకుండా చక్కగా పనిచేస్తుంది.
దీనికింద అట్టి అయ్యే విద్యుత్తుకు తగినంత పూర్తిగా